# న్యాయం జరిగేలా చూస్తాం..

- ఎంబసీతో మాట్లాడతాం..

- పాలమూరు వాసి నిజాముద్దీన్ కుటుంబ సభ్యులకు ఎంపీ డీకే అరుణ భరోసా



కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు20,ప్రభాతవార్త:** ఇటీవల ఆమెరికా పోలీస్ ల కాల్పుల్లో మృతిచెందిన పాలమూరు వాసి నిజామొద్దీన్ శనివారం మహబూబ్ నగర్ లోని బీకే రెడ్డి కాలనీలో నిజామొద్దీన్ కుటుంబాన్ని ఎంపీ అరుణ, ఎమ్మెల్యే యెన్నంతో కలిసి పరామర్శించారు. నిజామొద్దీన్ తల్లి దండ్రులు, కుటుంబ సభల ను ఓదార్చి ధైర్యం చెప్పారు. నిజామొద్దీన్ మృతదేహాన్ని పాలమూరుకు తీసుకొచ్చేలా ఇప్పటికే విదేశీ వ్యవహారాల శాఖ అధికారులతో మాట్లాడానని, ఎక్స్ టర్నల్ ఏఫైర్స్ కమిటీకి ఇప్పటికే లేఖ కూడా రాసినట్లు తెలిపారు. వీలైనంత త్వరగా నిజామొద్దీన్‌మృతదేహన్ని ఇండియా, పాలమూరుకు తీసుకువచ్చేలా కృషి చేస్తానని, అమెరికాలోని ఇండియన్ ఎంబసి అధికారులతో మాట్లాడతానన్నారు. ఈనెల 3న ఈ సంఘటన జరిగినప్పటికీ..ఈ విషయం మనకు ఆలస్యంగా బయటకు వచ్చిందని, గత 9ఏళ్ల నుంచి నిజామొద్దీన్ అమెరికాలో ఉంటున్న విషయాన్ని వెల్లడించారు.ఇటీవల రూమ్ మేట్స్ మధ్య గొడవ జరిగిందనీ.. వారిని ఆపే ప్రయత్నంలో పోలీసులువచ్చి నిజామొద్దీన్‌ను కాల్చిచంపినట్లు తెలిసిందని, వెంటనే..ఈ విషయం తెలిసిన వెంటనే మృతుడి తల్లి దండ్రులు, విదేశీ వ్యవహారాల శాఖ అధికారులతో మాట్లాడానన్నారు. ఈ విషయమై ఇప్పటికే ఎక్స్ టర్నల్ ఎఫైర్స్ కమిటీకి లేఖ రాశానన్నారు. తాను ఎల్లుండి ఢిల్లీ వెళ్లి, జామొద్దీన్ మృతదేహం ఇండియాకు వచ్చే విషయమై కేంద్రమంత్రితో మాట్లాడతానన్నారు.నిజామొద్దీన్ ఘటనపై తల్లిదండ్రులకు, మాకు చాలా అనుమానాలున్నాయని తెలుపడంతో ఈ ఘటనపై విచారణ జరిపేలా కాన్సులేట్ జనరల్ తో కూడా మాట్లాడతాను అసలు అక్కడ ఏంజరిగిందో తెలుసుకుని తగినవిచారణ జరిగేలాచర్యలుతీసుకుంటామని ఎంపీ భరోసా ఇచ్చారు.

# నిజామొద్దీన్ కుటుంబానికి అండగా ఉంటాం

◆ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి స్వదేశానికి మృతదేహాన్ని తెప్పిస్తాం..
◆ నిష్పక్షపాతంగా విచారణ జరుపాలి
◆ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** అమెరికాలో పోలీసుల ఫైరింగ్ వల్ల మృతి చెందిన మహబూబ్‌నగర్ నగరానికి చెందిన మహ్మద్ నిజామొద్దీన్ కుటుంబానికి అండగా ఉంటామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ నగరంలోని బికె రెడ్డి కాలనీలోని బాధిత కుటుంబానికి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుకోవడానికి అమెరికాకు వెళ్ళి అక్కడ ఒక మల్టీనేషనల్ కంపెనీ ల్లో ఉద్యోగం సంపాదించుకొని, జీవనం సాగిస్తున్న మన నగరానికి చెందిన నిజామొద్దీన్ అమెరికా పోలిసులు జరిపిన ఫైరింగ్‌లో అకాల మరణం చెందారని, ఇది ఎంతో బాధాకరమైన విషయం అని ఆయన చెప్పారు. మృతుని మృతదేహాన్ని ఇండియాకు రప్పించే ప్రయత్నం చేస్తున్నామని, మహబూబ్ నగర్ ఎంపి డికె అరుణతో చర్చించామని, అందుకు సంబంధించి, సచివాలయం నుంచి విదేశాంగ మంత్రిత్వ శాఖకు లేఖలు పంపించామని ఆయన తెలిపారు. ఎంపి కూడా చొరవ తీసుకుంటున్నారని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒక ప్రత్యేక అధికారిని నియమించిందని చెప్పారు. ఎలాంటి ఆలస్యం చేయకుండా వీలైనంత త్వరగా మృతదేహాన్ని ఇండియాకు రప్పిస్తామని ఆయన తెలిపారు. నిజాముద్దీన్ మృతి పైన, మృతుని కుటుంబ సభ్యులకు ఉన్న అనుమానాలను తొలగించాలంటే కేసును నిష్పక్షపాతంగా విచారణ చేయాల్సిన బాధ్యత అమెరికా ప్రభుత్వం పైన ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు సాదుల్లా,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు రాషెద్ ఖాన్, ఖాజా పాషా, ప్రశాంత్, అంజద్, ఉమర్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.



నిజామొద్దీన్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



జిల్లా పోలీసు అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ

# జిల్లాలో గంజాయి పూర్తిగా అరికట్టాలి

- గంజాయి రహిత జిల్లా నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- పట్టణాలలో శాంతిభద్రతలు, ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలి
- దసరా సెలవుల్లో దొంగతనాలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలి
- కేసుల దర్యాప్తులో నాణ్యత ప్రమాణాలు పాటించాలి
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి క్రైమ్, సెప్టెంబరు20 ప్రభాతవార్త:** శాంతి భద్రతలను పరిరక్షణ ప్రతి ఒక్క పోలీసు ప్రధాన లక్ష్యంగా పట్టణంలో మరింత ఉత్సాహంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శనివారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లాలోని డిఎస్పీలు, సీఐలు,అన్ని పోలీస్‌స్టేషన్ల ఎస్సైలతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, నెలవారి నేరసమీక్షా సమావేశం నిర్వహించి పెండింగ్ కేసులు తెలుసుకొని చాలా కాలమునుండి పెండింగ్‌లో ఉన్నటువంటి కేసులను సంబంధిత అధికారులు పూర్తి చేయాలని, పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులకు సంబంధించిన డాక్యుమెంట్స్ ఎస్‌ఎఫ్‌ఎల్ రిపోర్ట్స్, మెడికల్ సర్టిఫికెట్ త్వరగా తెప్పించి కేసులు ఛేదించాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుచోటు చేసుకోకుండాప్రశాంత వాతావరణంలో పూర్తి చేయడానికి సహకరించిన ప్రజలకు, కృషిచేసిన ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది అధికారికి అభినందనలు తెలియజేశారు.అదేవిధంగా రానున్న దుర్గాదేవి మరియు శారద మాత నవరాత్రి ఉత్సవాలను సంఘటన జరగకుండా విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపడానికి ప్రత్యేక కార్యచరణను అవలంబించనున్నట్లు అందులో భాగంగానే, ఓపెన్ డ్రింకింగ్, గ్యాంబ్లింగ్, గేమింగ్, మట్కా లాంటి వాటిని పూర్తిగా రూపుమాపేల కృషి చేయాలని తెలిపారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా నిర్మించడానికి జిల్లాలోని ప్రతి ఒక్క పోలీసు అధికారి పూర్తి స్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని గంజాయిని అరికట్టాలని తెలిపారు. రానున్న దుర్గ నవరాత్రి మరియు శారదా దేవి ఉత్సవాలలో మండలాల పరిధిలోని ప్రతి ఒక్క గ్రామాలలో కమిటీ సభ్యులచే సమావేశాలు ఏర్పాటు చేసి డీజెలను ఏర్పాటు చేయరాదని, రాత్రి సమయాలలో మండపాలలో మగ వ్యక్తులు ఉండేలా చూసుకోవాలని, మహిళలకు రక్షణగా షీ టీం బృందాలు ఈవ్ టీజింగ్ జరగకుండా పర్యవేక్షిస్తుంటాయని, ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ద్వారా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలియజేయాలన్నారు. ప్రజలకు విద్యార్థులకు చట్టాలపట్ల నేరాల పట్ల భవిష్యత్తు పట్ల అవగాహన కల్పించే విధంగా ప్రజలతో విద్యార్థులతో సత్సంబంధాలను మెరుగుపరిచే విధంగా అవగాహన కార్యక్రమాలను కార్యక్రమాలను నిర్వహించాలని తెలియజేశారు. రౌడీలు, సస్పెక్ట్‌లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా కఠినమైన చర్యలతో కట్టడి చేయాలని సూచించారు. ప్రజలను వడ్డీ పేరుతో నడ్డి విరిచే వ్యాపారుల పట్ల చట్ట ప్రకారం కఠినమైన చర్యలతో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. దసరా సెలవులు ఉండటంతో చాలామంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదునుగా తీసుకొని దొంగలు చేతివాటం చూపిస్తారు.పోలీస్‌స్టేషన్ల పరిధిలో దొంగతనాలు జరగకుండా గట్టిగా గస్తీ నిర్వహిస్తూ రాత్రి సమయాలలో అనవసరంగా రోడ్లపై తిరిగే వారినీ కట్టడి చేసి ఫింగర్ ప్రింట్స్ పరికరం ద్వారా తనిఖీలు చేస్తూ దొంగతనాలను జరుగకుండా అరికట్టాలని ఎస్పీ అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, వనపర్తి సిఐ కృష్ణయ్య, కొత్తకోట సిఐ రాంబాబు, ఆత్మకూరు సిఐ శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్, సిసిఎస్ సీఐ రవిపాల్, వనపర్తి జిల్లాలోని ఎస్సైలు, డిసిఆర్బి, ఐటి కోర్, కమ్యూనికేషన్, ఫింగర్ ప్రింట్స్ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా రూ.3.94 కోట్ల వేరుశనగ విత్తనాలు

● నూనెవిత్తుల పథకంలో 5475 ఎకరాలకు సాయం ● సబ్సిడీపై 1029 యంత్రాలు ● జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి వెల్లడి

**జడ్చర్ల, సెప్టెంబరు20 ప్రభాతవార్త:** జాతీయ నూనె విత్తుల అభివృద్ధి పథకం కింద జడ్చర్ల నియోజకవర్గం పరిధిలోని 5475 మంది రైతులకు ఒక్కో రైతుకు ఒక ఎకరానికి 60 కిలోల చొప్పున సుమారు రూ.3.94 కోట్ల విలువైన వేరుశెనగ విత్తనాలను ఉచితంగా ఇవ్వనున్నట్లు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ఆయా మండలాల్లో ఎంపిక చేసిన క్లస్టర్లలోని రైతులకు ఈవిత్తనాలను అందించనున్నట్లు తెలిపారు. దీనితో పాటుగా వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా నియోజకవర్గంలోని రైతులకు 40శాతం సబ్సిడీతో 1029 యంత్ర పరికరాలను అందించనున్నట్లు వివరించారు.నూనె విత్తుల అభివృద్ధి పథకంలో భాగంగా నియోజకవర్గంలోని ఆరు మండలాల పరిధిలో ఎంపిక చేసిన క్లస్టర్లలో 5475 ఎకరాల (2190 హెక్టార్లు)ను వేరుశెనగ సాగు కోసం ఎంపిక చేసినట్లు శనివారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో అనిరుధ్ రెడ్డి చెప్పారు. జడ్చర్ల మండలంలో 500 హెక్టార్లు, మిడ్జిల్ మండలంలో 500 హెక్టార్లు, నవాబుపేట మండలంలో 500 హెక్టార్లు, ఉర్కొండ మండలానికి 600 హెక్టార్లు, బాలానగర్ మండలానికి 60 హెక్టార్లు, రాజాపూర్ మండలానికి 30 హెక్టార్లు చొప్పున ఈ పథకంలో ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ పథకం కింద ఎంపిక చేసిన క్లస్టర్లలోని రైతులకు ఒక్కో రైతుకు ఒక్కో ఎకరానికి 60 కిలోల వేరుశెనగ విత్తనాలు చొప్పున ఉచితంగా ఇస్తారని చెప్పారు. అదేవిధంగా వ్యాల్యూచైన్ క్లస్టర్స్ (వీసీసీ) పథకంలో భాగంగా రైతుల పొలాల్లో భూసార పరీక్షలు, వేరుశనగలో మంచి దిగుబడులు సాధించడానికి అవసరమైన శిక్షణలు ఇవ్వడంతో పాటుగాస్వచ్ఛంధ సంస్థల ద్వారా మార్కెట్ లింకేజీలను కూడా ఇప్పించడానికి ప్రయత్నించడం జరుగుతుందన్నారు. 40శాతం సబ్సిడీతో 1029 యంత్ర పరికరాలు: కాగా వ్యవసాయ యాంత్రీకరణ (ఫాం మెకనైజేషన్) పథకంలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా రైతులకు 1029 యంత్ర పరికరాలను 40శాతం రాయితీతో అందించనున్నామని అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, రొటోవేటర్లు, ఎరువులు విత్తనాలు వేసే గొర్రు, కల్టివేటర్లు, పొలం గట్లు కట్టే యంత్రాలు (బండ్ ఫార్మర్లు), కలుపుతీసే పవర్ వీడర్లు, బ్రష్ కట్టర్లు, పవర్ టిల్లర్లు, గడ్డి చుట్టే యంత్రాలు తదితర యంత్రాలను ఈ పథకంలో భాగంగా రైతులకు అందించనున్నామని తెలిపారు. వీటిలో నియోజకవర్గానికి 733 బ్యాటరీ స్ప్రేయర్లు రాగా వాటికి రూ.1000 సబ్సిడీ ఉంటుందని చెప్పారు. అలాగే 126 పవర్ స్ప్రేయర్లు మంజూరు కాగా వాటికి రూ.10 వేల చొప్పున సబ్సిడీ ఉంటుందన్నారు. రొటోవేటర్లు 30 వచ్చాయని, వాటికి రూ.50 వేల సబ్సిడీ ఉంటుందని తెలిపారు. విత్తనాలు ఎరువులు వేసే గొర్రుపై రైతులకు రూ. 30 వేల సబ్సిడీ ఇస్తారని, నియోజకవర్గానికి ప్రస్తుతం 6 గొర్రులు మంజూరు అయ్యాయని చెప్పారు. నియోజకవర్గానికి 32 కల్టివేటర్లు మంజూరు కాగా వీటిపై రూ. 20 వేలు సబ్సిడీ ఇస్తారన్నారు. బండ్ ఫార్మర్లలో మ్యాన్యువల్ గా పని చేసే 3 యంత్రాలు మంజూరు కాగా వాటిపై రూ.15 వేలు, ఆటోమేటిక్‌గా పని చేసే యంత్రాలు 4 మంజూరు కాగా వాటిపై రూ.1.50 లక్షలు సబ్సిడీ ఉంటుందని తెలిపారు. అలాగే 5 పవర్ వీడర్లు మంజూరు అయ్యాయని వీటిపై రూ.35 వేలు రాయితీ ఉంటుందని చెప్పారు. వీటితో పాటుగా 11 బ్రష్ కట్టర్లు మంజూరు కాగా వీటిపై రూ.35 వేలు సబ్సిడీ ఉంటుందన్నారు. అలాగే 9 పవర్ టిల్లర్లు 9 మంజూరు కాగా వీటిపై రూ.1 లక్ష, గడ్డి చుట్టే యంత్రాలు 6 మంజూరు కాగా వీటిపై రూ.2 లక్షల చొప్పున సబ్సిడీలు ఉంటాయని అనిరుధ్ రెడ్డి వివరించారు. ఈ పథకాలకు సంబంధించిన ఇతర సమాచారం వివరాల కోసం మండల వ్యవసాయ అధికారులు (ఎంఏఓలు), వ్యవసాయ విస్తరణాధికారు (ఏఇఓ)లను సంప్రదించాలని అనిరుధ్ రెడ్డి సూచించారు.



# కుక్కలు.. బాబోయ్

● జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో పిచ్చి కుక్క స్వైర విహారం
● 17 మందిని కరిచిన శునకం
● ఇద్దరి పరిస్థితి విషమం
● మహబూబ్‌నగర్ జిల్లా దవఖానకు తరలింపు
● ప్రజలు మొరపెట్టుకున్న పట్టించుకోని అధికారులు



**జడ్చర్ల, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీలో పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. ఒకే పిచ్చి కుక్క స్వైర విహారం చేసి కావేరమ్మపేట కమ్యూనిటీ భవనం వద్ద సంత సమీపంలో 17 మందిని కరవడంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వెంటనే గమనించిన స్థానికులు ఆగ్రహంతో పిచ్చికుక్కను వెంటాడి కొట్టి చంపారు.గాయపడిన వారిని చికిత్స కోసం జడ్చర్ల ఏరియా ఆసుపత్రికి తరలించి టీకావేయించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని జిల్లా ఆసుపత్రికి 108అంబులెన్స్‌లో తరలించారు.ఇదిలా ఉండగా కొన్ని నెలలుగా పిచ్చి కుక్కలు స్వైర విహారం చేస్తున్నట్లు స్థానిక ప్రజలు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేశారు. పిచ్చి కుక్కల నియంత్రణకు చర్యలుతీసుకుంటున్నట్లు జడ్చర్లమున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి తెలిపారు.

## కల్వకుర్తి మున్సిపాలిటిన్ని

# ఆదర్శంగా నిలబట్టేందకు కృషి

## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిని ఆదర్శంగా నిలబట్టేందుక ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు.72 లక్షల నిధులతో చేపట్టే పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన, భూమి పూజ చేశారు. మున్సిపాలిటిలోని జెపినగర్ జూనియర్ కళాశాలలో రూ 43 లక్షల రూపాయలతో, పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.9 లక్షలతో, ఎన్జీవోస్ కాలనీలో రూ.20 లక్షలతో సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రభుత్వ మోడల్ డిగ్రీ కాలేజీలో బతుకమ్మ సంబరాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలో ఉన్న అన్ని ప్రాంతాల్లో దశలవారీగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో పూర్తి స్థాయిలో సిసి రోడ్డులు, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మాహిళలు ఎంతగానో సంబురంగా నిర్వహించుకునే పండుగ అని, బతుకమ్మ సంబురాల్లో పాల్గొనేందుకు నన్ను ఆహ్వానించిన కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపకులను అభినందించారు. విద్యతో పాటు క్రీడలు,సంస్కృతి సంప్రదాయాలను మరిచిపోకుండా ప్రతి యేటా నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు సంజీవ్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, పుస్తకాలరాహుల్, రాములు ,రమాకాంత్‌రెడ్డి, రేష్మబేగం, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

*జిల్లాలో కొనసాగుతున్న జాతీయ రహదారి 167కే నిర్మాణ పనులకు భూ సేకరణ..*

# అక్టోబర్ 15 నాటికి పూర్తి చేస్తాం

**- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



సమావేశంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్20 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులకు సంబంధించి భూసేకరణ, నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జిల్లాల కలెక్టర్లును ఆదేశించారు. శనివారం సాయంత్రం హైదరాబాద్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సెక్రటేరియట్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లాల కలెక్టర్లు, జాతీయ రహదారుల, రెవెన్యూ అధికారులతో జాతీయ రహదారుల నిర్మాణాల పురోగతి కోసం కావాలని భూసేకరణ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ నుండిఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరిస్తూ ఎన్‌హెచ్ 167 కే జాతీయ రహదారి 79.3 కిలోమీటర్ల మేర నాగర్‌కర్నూల్ జిల్లాలో కల్వకుర్తి–కొల్లపూర్ సోమశిల వరకు 106.7 హెక్టార్ల విస్తీర్ణం భూమి అవసరం కాగా ఇప్పటి వరకు77.5 హెక్టార్ల విస్తీర్ణం భూసేకరణ పూర్తైందని, మిగిలిన 29.2 హెక్టార్ల విస్తీర్ణం భూ సేకరణ పనులను అక్టోబర్ 15 వ తేదీ వరకు భూ సేకరణ పనులను పూర్తిచేసి జాతీయ రహదారుల నిర్మాణానికి ఎలాంటి ఆటంకం లేకుండా పూర్తి చేస్తామని కలెక్టర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. ముఖ్యంగా నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని మూడు గ్రామాల పరిధిలోని భూ సేకరణ పనులను పూర్తి చేస్తామని, కల్వకుర్తి మండల పరిధిలో ఉన్న కోర్టు కేసులను పరిగణనలోకి తీసుకొని వేగవంతంగా పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ ప్రాంతాల్లో మిగిలిన భూసేకరణ పనులను వేగవంతంగా పూర్తి చేసి జాతీయ రహదారుల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లోఅదనపు కలెక్టర్‌పి.అమరేందర్, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ ఆర్డీవోలు సురేష్, బన్సీలాల్, జనార్దన్ రెడ్డి, నేషనల్ హైవే డిఈ రమేష్ బాబు,కలెక్టరేట్ భూ సేకరణ విభాగం సూపరిండెంట్ నారాయణ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు గారంటీలు సమర్పించిన మిల్లర్లకే ఖరీఫ్ ధాన్యం కేటాయింపు

**అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్**

**వనపర్తి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** గత సీజన్లలో సీఎంఆర్ పూర్తి చేసి ఉండి, ఇపుడు బ్యాంకు గారంటీలు సమర్పించిన మిల్లర్లకే 2025,26 ఖరీఫ్ సీజన్లో వరి ధాన్యం కేటాయించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశమందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో మిల్లర్లతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2025,26 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి 430 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.ఈ సారి 4.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పీపీసీ లకు వస్తుందని అంచనా ఉన్నట్లు చెప్పారు. ఈ సీజన్లో మిల్లర్లకు ఇబ్బంది లేకుండా క్లీనర్ లు ఏర్పాటు చేయించి ధాన్యం క్లీన్‌గా, నిర్దేశించిన తేమ వచ్చే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గత సీజన్లలో సీఎంఆర్ పూర్తి చేసి ఉండి, ఇపుడు బ్యాంకు గారంటీలు సమర్పించిన మిల్లర్లకే 2025,26 ఖరీఫ్ సీజన్లో వరి ధాన్యం కేటాయించడం జరుగుతుందని చెప్పారు. డీఫాల్టర్‌లకు పెండింగ్ పూర్తి చేస్తేనే కొత్తగా ధాన్యం కేటాయించడం జరుగుతుంది అన్నారు. ఇక గత ఖరీఫ్ సీజన్ కి సంబంధించి పెండింగ్ సీఎంఆర్ ఇవ్వాల్సిన మిల్లర్లు నవంబర్12 తేదీ లోపు సమర్పించాలని ఆదేశించారు. మిల్లర్లు వారికి కేటాయించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి మాత్రమే ధాన్యాన్ని దింపుకోవాలని సూచించారు. సమావేశంలో పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, పౌర సరఫరాల సంస్థ డి ఎం జగన్మోహన్, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న అదరపు కలెక్టర్ (రెవెన్యూ), పాల్గొన్న జిల్లా అధికారులు



మూసి ఉన్న నార్లోన్ కుంట అంగన్‌వాడీ సెంటర్

# మూత పడిన అంగన్‌వాడీ సెంటర్లు

◆ బీఎల్‌ఓల శిక్షణకు వెళ్లిన టీచర్లు
◆ ఆయాలు సైతం లేని సెంటర్లు మూత
◆ వెనుదిరుగుతున్న చిన్నారులు

**దేవరకద్ర, సెప్టెంబరు20 ప్రభాతవార్త:** ప్రభుత్వం పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో గర్భిణులు, బాలింతలు, పిల్లల సంపూర్ణ ఆరోగ్యం కోసం, పౌష్టికాహారం పంపిణీతో పాటు ప్రీస్కూల్‌గా అంగన్‌వాడీ కేంద్రాలు పని చేస్తున్నాయి. ఆయితే అంగన్‌వాడి కేంద్రాలలో టీచర్లుగా విధులు నిర్వర్తిస్తున్న వారిని ఆయా గ్రామాలలో బిఎల్వోలుగా బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుతం ప్రభుత్వం ఎన్నికలకు సంబంధించి కసరత్తు నిర్వహించడంతో అందులో భాగంగా గ్రామాలలో ఓటర్ లిస్టు సంబంధించి తప్పు ఒప్పుల సవరణ చేసేందుకు బుధ,గురు, శని వారాల్లో దేవరకద్ర తహశీల్దార్ కార్యాలయం, కౌకుంట్ల తహసిల్దార్ కార్యాలయాలలో గ్రామాలలోని అంగన్వాడి టీచర్లను పిలిపించారు.దేవరకద్ర, కౌకుంట్ల మండలాల మొత్తం 58 అంగన్‌వాడి సెంటర్లు ఉండగా, రెండు మండలాల్లో కలిపి ఆయాలు సైతంలేని 16 కేంద్రాలు పూర్తిగా మూతపడ్డాయి. అంతకుముందు పోషన్‌బీ పడాయిబీ పై మూడు రోజుల పాటు శిక్షణ తరగతులు మంగళవారం రోజు కూడా సెంటర్ మూతపడింది. ఈ ఓటర్ లిస్టు సవరణలు తప్పకుండా పాల్గొనాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు ఉండడంతో పోషన్ బి పడయి బి శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం కొనసాగించి వాయిదా వేశారు. ఈ ఒక వారంలోనే నాలుగు రోజులుగా అంగన్‌వాడి సెంటర్లో మూసి ఉండటం గమర్హం. ఈ విషయం పై గ్రామాలలో సమాచారం లేకపోవడం వల్ల చిన్నారులు,బాలింతలు, సెంటర్ల దగ్గరికి వచ్చి వెనుతిరిగి వెళ్లారు. చిన్నారుల తల్లి దండ్రులు గ్రామాలలో తమ కూలీ పనుల కోసం వెళ్లేవారు కూడా ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయంపై ఐసిడిఎస్ సూపర్‌వైజర్ గీతను వివరణ కోరగా ఓటర్ లిస్ట్ పనులు త్వరగా పూర్తి కావాలని బిఎల్‌వోలను పిలిపించి త్వరగా పూర్తి చేయాలని జిల్లా అధికారుల ఆదేశాలు ఉన్నాయని వారు తెలిపారు.

# సీఎం సహాయనిధి చెక్కు అందజేత



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేస్తున్న మార్కెట్ కమిటీ ఛైర్మన్ రహమతుల్లా

**ఆత్మకూర్ సెప్టెంబర్ 20,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలను ఆదుకునేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను రాజకీయాలకతీతంగా కొనసాగి స్తామని ఆత్మకూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ రహమతుల్లా అన్నారు. మున్సిపల్ కేంద్రమైన ఆత్మ కూరు పట్టణంలోని రెండవ వార్డుకు చెందిన గుండాల మాధవి అనారోగ్యం పాలై సతమతమ వుతున్న విషయాన్ని రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి కి చేరవేయడంతో తక్షణమే స్పందించి 37 వేల రూపాయల చెక్కును అందజేయాలని ఆదేశించినట్లుగా ఆయన తెలిపారు. ఈ మేరకు శనివారం రోజు పట్టణంలోని బాధితురాలి ఇంటి వద్దకే వెళ్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ రహమతుల్లా ఆత్మకూర్ పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు తదితరులు ముఖ్యమంత్రి సహా యనిధిచెక్కునుఅందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు....

# ఘనంగా బతుకమ్మ సంబరాలు



శ్రీవాణి పాఠశాల ఆవరణలో బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

**ఆత్మకూం సెప్టెంబర్ 20, ప్రభాతవార్త;** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని శ్రీవాణి పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం రోజు బతుకమ్మ సంబరాలను ఘనం గా జరుపుకున్నారు. ఆదివారం నుంచి దసరా, బతుకమ్మ పండగ సెలవులు ప్రకటిస్తున్న నేపథ్యం లో ముందస్తుగానే బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీవాణి పాఠశాల ప్రిన్సిపల్ లతా గంగాధర్ మాట్లాడుతూ పువ్వులను దేవతలగా కొలిచే పండుగగా భావించే తెలం గాణ రాష్ట్ర ప్రజలకు బతుకమ్మ పండుగ జరుపుకోవడం అదృష్టంగా భావించాలని ఆమె అన్నారు. దసరా పండుగను సైతం చెడుపై మంచి సాధించే విజయంగా అభివర్ణిస్తూ విద్యార్థిని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పూలతో ప్రత్యేకంగా తయారు చేసిన బతుకమ్మలను ప్రదర్శిస్తూ విద్యార్థిని విద్యార్థులు వివిధ రూపాల కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వజూనియర్ కళాశాలప్రిన్సిపల్ సైదులు, ఉపాధ్యాయ బృందం శ్రీవాణి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులతో పాటుగా పలువురు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ సీటు సాధించిన శేషంపల్లి విద్యార్థిని ఎస్.అనన్య



**మల్దకల్ సెప్టెంబర్20, ప్రభాతవార్త;** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన నీట్ పరీక్ష ఫలితాలలో మల్దకల్ మండలం శేషంపల్లి గ్రామానికి చెందిన హనుమంతురెడ్డి మనుమరాలు సంజీవరెడ్డి రాధ దంపతుల కుమార్తె ఎస్అనన్య ప్రభుత్వ కోటాలో మంచి ర్యాంకు సాధించి మహబూ బనగర్ జిల్లా మెడికల్ కాలేజీలోసీటు సాధించింది. అదే విధంగా గ్రామం నుండి విద్యార్థినీ అనన్య మొట్టమొదటి సారిగా మెడిసిన్ లో ఎంబిబీఎస్ సీట్ సాధించడం పట్ల కుర్తి రావులచెరువు గ్రామానికి చెందిన అనన్య తాత గారైనపటేల్ బ్రదర్స్, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న దృశ్యం

**శ్రీరంగాపూర్, సెప్టెంబరు20 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండలం కంబలపురం గ్రామంలో వనపర్తి ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మేకల రమేష్ రూ.15000, నందిపేట నాగయ్య రూ.22000, కొమ్ము శారద రూ. 16000 పంపిణీ చేయడం జరిగింది. చెక్కులను తీసుకున్నవారు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగా రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కన్వీనర్ డి మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, మాజీ ఉపసర్పంచ్ కృష్ణయ్య నాయుడు, నీరడి ఆనంద్ సాగర్, క్రషర్ శాంతయ్య, రాజ్‌కుమార్‌యాదవ్, కొండయ్య, నాగేష్, నాగరాజు, రాముడు, ఆనంద్‌సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్

**పెబ్బేర్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** పెబ్బేర్ పట్టణంలో ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కులీ కుతుబ్ షా పాలిటెక్నిక్ మాజీ ప్రిన్సిపాల్ శ్రీభాస్కర్‌రావు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ ఈ కళాశాల నుండి పాలిటెక్నిక్ పట్టా పొందిన పూర్వ విద్యార్థి నులు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు, సాఫ్ట్వేర్ రంగాలలో స్థిరపడడం జరిగిందని పేర్కొన్నారు. మీరు కూడా భవిష్యత్తులో ఇంజనీరింగ్ పూర్తి చేసి ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొంది ఈ కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే డిప్లమా పూర్తిచేసిన విద్యార్థి నులకు పట్టాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జయచంద్ర అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో చిన్నపిల్లల ఆరోగ్యంపై ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి




చిన్నారులకు పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

**పెబ్బేర్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** ఆరోగ్య మహిళ శక్తివంతమైన కార్యక్రమం సందర్భంగా పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం రోజు పట్టణ, మండలము లోని వివిధ గ్రామాలకు చెందిన 48 చిన్న పిల్లలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్న పిల్లల వైద్యాధికారి స్పెషలిస్ట్ డా. వినోద్‌చే హెల్త్ చెకప్ నిర్వహించి పిల్లలకు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా. ప్రవళిక, హెల్త్ సూపర్‌వైజర్స్ లీలమ్మ, స్వరూప రాణి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ తిరుపతయ్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వినోదా, స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్ కృష్ణ, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్, శారదా ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంతో స్వచ్ఛభారత్ కార్యక్రమం

**పెబ్బేర్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం పాతపల్లి, చింతకుంట ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణం స్వచ్ఛభారత్ కార్యక్రమం మండల అధ్యక్షుడు నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేరు మీద ఆంజనేయస్వామి దేవాలయంలో అర్చన చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా స్థానిక సంస్థల జిల్లా కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేంద్ర గౌడ్, వెంకటరామిరెడ్డి , దేవేందర్ నాయుడు, గోవింద నాయుడు, సేవపక్షం మండల కో కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితాలను సక్రమంగా పరిశీలించాలి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

**గద్వాల టౌన్ సెప్టెంబర్20, ప్రభాతవార్త:** 2002,2025 ఓటరు జాబితాలను సమగ్రంగా పరిశీలించి, సరిపోల్చే ప్రక్రియను సమర్ధవంతంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ సమా వేశం హాల్ నందు ఓటరు జాబితా సరి పోల్చే ప్రక్రియ శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 2002, 2025 ఓటరు జాబితాల సరిపోల్చే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఓటరు జాబితా సరిపోల్చ టంలో రెవిన్యూ గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని పరిశీలించా లని తెలిపారు. ఓటర్ల జాబితా పరిశీలనను సక్రమంగా నిర్వహిం చేందుకు నాలుగు కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. ఓటర్ల వర్గీకరణ ప్రకారం, 2002 జాబితాలో ఉన్నవారిని ఏ, లేని వారిని బి, 22-37 మధ్య వయస్సు ఉన్నవారిని సీ, 18-21 మధ్య ఉన్నవారిని డికేటగిరిలో నమోదు చేయాలని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహించడానికి ముందుగా, ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఓటర్ల జాబితాను 2025 ఓటరు జాబితాతో పోల్చి, కామన్‌గా ఉన్న పేర్లను మినహాయించి, 2002 తర్వాత కొత్తగా నమోదు అయిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో సక్రమంగా ధృవీకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రోఫార్మా ప్రకారం రిపోర్టు తయారు చేయాలని అన్నారు. ఎస్.ఐ.ఆర్. కు సంబంధించి డెస్క్ వరకు సెప్టెంబర్ 23 నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని నిర్దేశిత గడువులోగా ప్రక్రియ పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో ఆర్డిఓ అలివేలు, అన్ని మండలాల తహసిల్దార్లు, బి.ఎల్.ఓలు, ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి

**జిల్లా హెచ్‌ఎంల సంఘం అధ్యక్షుడు జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి**



ఉప్పునుంతల హైస్కూల్‌లో అలంకరించిన బతుకమ్మ సంబరాలు

**ఉప్పునుంతల, సెప్టెంబరు20 ప్రభాతవార్త:** సంస్కృతి సాంప్రదా యాలను కాపాడుకోవాలని, బతుకమ్మ అంటే బతుకమ్మ అమ్మ అనే అర్థం కలిగి ఉంటుందని ఇది మహిళా జీవితానికి స్త్రీల బలమైన భావాలకు ప్రతీక అని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జిల్లాహెచ్‌ఎంల సంఘం అధ్యక్షుడు జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన ఉప్పునుంత లలోని పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ముం దస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ పండుగ సమయంలో వచ్చే తంగేడు, చామంతి తదితర రంగుల పూవులతో పాఠశాలఉపాధ్యాయినీలు, విద్యార్థినిలు బతుకమ్మ ఎంతో అందంగా అలంకరణ ప్రాయంగా పేర్చి ఆట పాటలతో ఆడి పాడారు. పాఠశాల లో సందడి చేయడంతో పండుగ వాతావరణం ముందుగానే నెలకొంది. పాఠశాల లో చేపట్టిన ముందస్తు బతుకమ్మ సంబరాలు చుపరుల ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్ర మంలో పీఎం శ్రీ హెచ్‌ఎం జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి, నీలం శ్రీధర్, శ్యాంసుందర్‌గౌడ్, పోకల సతీష్, అజ్మతుల్లా, చంద్రశేఖర్, మల్లారెడ్డి, రాజు, రాజా వర్ధన్ రెడ్డి, పిడి రమేష్, కల్పన, శ్యామల గౌరీ తదితరులు పాల్గొన్నారు.



వెల్టూరు హైస్కూల్‌లో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు

**వెల్టూర్ హైస్కూల్‌లో:** తెలంగాణ సంస్కృతిలో బతుకమ్మ పండుగ ఒకటని వెల్టూర్ హై స్కూల్ హెచ్‌ఎం ఆంజనేయులు అన్నారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా ముందస్తుగా శనివారం హైస్కూల్లో పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని లు, విద్యార్థి నిలు వివిధ రకాల పూలతో అలంకరించిన బతుకమ్మను పాఠశాల ఆవరణలో పెట్టి బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్ర మంలో ఆ పాఠశాల హెచ్‌ఎం ఆంజనేయులుతో పాటు ఉపాధ్యా యులు రవి శేఖర్, రవీందర్, వెంకటయ్య, వ్యాయామ ఉపాధ్యా యులురమేష్, పాఠశాలఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌ని నిర్మూలించి ఆరోగ్య భారత్‌ని నిర్మిద్దాం!

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు**



స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

**వనపర్తి రూరల్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** ప్లాస్టిక్‌ని నిర్మూలించి ఆరోగ్య భారత్‌ని నిర్మిద్దామని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా పక్షం 2025లో భాగంగా శనివారం వనపర్తి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన సేవాపక్షం పట్టణ కో కన్వీనర్ కడమంచి శివ ఆధ్వ ర్యంలో 8వ వార్డు మున్సిపల్ పార్కులో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కొనసాగుతున్న సేవా పక్షంలో భాగంగా వనపర్తి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో స్వచ్ఛత, పరిశుభ్రత అంశంపై స్వచ్ఛ భారత్ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రతి కుటుంబం కూడా తన వంతు బాధ్యతగా వాడకం తగ్గించాలని, ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి హాని కలిగితే ఓజోన్ పొర ప్రమాదంలో చిక్కుకొని భవిష్యత్తు తరాలకు ఆక్సిజన్ అందే అవకాశం కూడా లేదని, ప్రతి ఒక్కరు కూడా తన ఇంటిని తన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్య భారత్ కు సహకరించాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం సందర్భంగా 8వ వార్డ్ జంగాల గుట్టకు చెందిన బిజెపి సీనియర్ నాయకులు కడమంచి ముత్యాలును సన్మానించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, పట్టణ ప్రధాన కార్యదర్శి దంతోజు నవీన్, పట్టణ కోశాధికారి కూన శ్రీకాంత్, కార్యదర్శి బిజెపి సీనియర్ నాయకులు ముత్యాలు, విజయ్ సాగర్, వార్డు ఇంచార్జ్ చిన్న రాయుడు, శివ, నరేష్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న స్థానికులు



క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న గ్రామస్తులు, ఉపాధ్యాయులు

**ఉప్పునుంతల, సెప్టెంబరు20 ప్రభాతవార్త :** మండలంలోని వెల్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో కొనసాగుతున్న 35 వ సబ్ జూనియర్ జిల్లా స్థాయి కబడ్డీ శిక్షణ పొందుతున్న క్రీడాకారుల ను స్థానికులు ఎంతో ఉత్సాహంగా ముందుకు వచ్చి వారిని ప్రోత్స హిస్తున్నారు. క్రీడాకారులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం వేళల్లో స్నాక్స్‌లను అందిస్తున్నారు. శనివారం హైస్కూ ల్లో చదువుకున్న పూర్వపు విద్యార్థి శ్రీ మల్ల శ్రీనివాసులు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా వెల్టూరు గ్రామానికి చెందిన గంట కురుమయ్య ,గంట శేఖర్ బియ్యం అందజేశారు. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ క్రీడాకా రులను ప్రోత్సహిస్తూ వారికి కావలసిన సౌకర్యాలు కల్పించడంలో పిడి రమేష్ కీలక పాత్ర పోషిస్తున్నారు. గ్రామానికి చెందిన వారిని అవగాహన కల్పిస్తూ క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా పిడి రమేష్ నిరంతరం కృషి చేస్తున్నారు. శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు ప్రోత్సాహకం అందిస్తున్న వారిని శాలువాలు కప్పి ఘనంగా సన్మానిస్తున్నారు. శనివారం జరిగిన కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ గున్నమోని లింగమయ్య యాదవ్, ఉపాధ్యాయులు రమేష్, సురేందర్, రవి శేఖర్, జ్యోతి, జంగయ్య, వెంకటయ్య, క్రీడాకారులను, ఉపాధ్యాయులను, గ్రామస్థులను చైతన్య పరుస్తున్న గ్రామ యువకులు గుద్దటి బాలరాజు, సమ్మద్, సయ్యద్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన జిల్లా నూతన రెడ్ క్రాస్ పాలక మండలి సభ్యులు



ఎస్పీని సన్మానిస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ సంగాల అయ్యపు రెడ్డి, సభ్యులు

**గద్వాల టౌన్ సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జోగులాంబ గద్వాల జిల్లా పాలకమండలికి ఎన్నికైన నూతన కార్యనిర్వాహక సభ్యులు శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావునీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. మూడు సంవత్సరాల పదవీ కాలా నికి ఎన్నికైన ఈ కార్యనిర్వహక సభ్యులు గౌరవ జిల్లా ఎస్పీ సహకా రంతో సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనుటకు సిద్ధం గా ఉన్నట్లు తెలిపారు. అంతే కాకుండ చాలా సంవత్సరాలుగా కోరుతు న్న రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయం, రక్తనిధి కేంద్రం , ఈ మధ్యనే మంజూరు కాబడిన వయోవృద్ధుల డే కేర్ సెంటర్ స్థల విషయంలో ఎస్పీతో చర్చించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాస్ రెడ్ క్రాస్ సొసైటీ నూతన పాలకమండలికి ఎన్నికైన జిల్లా ఛైర్మన్ సంగాల అయ్యపు రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు జి.రమేష్, ఇతర కార్య నిర్వాహక సభ్యులను గౌరవిస్తూ వారు చేసే కార్యక్రమాలకు నా సంపూర్ణ సహకారం ఉంటుందని, రెడ్ క్రాస్ స్థల కేటాయింపు, డే కేర్ సెంటర్ భవన సదుపాయాల విషయంలో తన సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అదే విధంగా డిఎస్పీ వై.మొగులయ్య ను కలిసి సత్కరించారు. రెడ్ క్రాస్ సొసైటీ భవిష్యత్తు కార్యచరణను వివరించి వారి సహాయ సహకారాలను అందజేయాలని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించి ఎల్లవేళలా నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యనిర్వాహక సభ్యులు గంగాధర్ గౌడ్, రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్ మల్లికార్జున్, చాగాపురం లక్ష్మీనారాయణ గౌడ్, అక్బర్ బాషా, బండారి పాల్ సుధాకర్ పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేర్చాలి



పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం సమర్పిస్తున్న ఎంఆర్పిఎస్ నాయకులు

**ఆత్మకూర్ సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ ఎన్నికల సమయంలో దివ్యాంగులకు మరియు ఒంటరి మహిళలకు ఇచ్చిన ఎన్నికల హామీలను తక్షణమే నెరవేర్చేందుకు చర్యలు చేపట్టాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా కమిటీ సభ్యులు అజపాగు మాసన్న ఆత్మకూర్ మండల అధ్యక్షులు దండు శ్రీనివాసులు తదితరులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు శనివారం రోజు ఆత్మకూరు మండలంలోని పిన్నంచర్ల గ్రామ పంచాయతీ కార్య దర్శి వికలాంగులకు పెన్షన్లు పెంచాలంటూ ధర్నా నిర్వహించడంతోపాటుగా వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులకు మరియు ఒంటరి మహిళలకు పెంచిన పెన్షన్ విధానాన్ని అమలు చేసే వరకు పోరాటాలు ఉధృతం చేసేందుకు ఎమ్మార్పీఎస్ అగ్రభాగాన నిలుస్తుందని వారు పేర్కొన్నారు ఎన్నికల హామీలను తక్షణమేంద్రవే తిని పక్షంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన విధంగా బుద్ధి చెప్పాల్సి వస్తుందని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు డాక్టర్ కృష్ణ మాదిగ వెంకటేష్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తోమాలపల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**పెబ్బేరు, సెప్టెంబరు20 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం తోమా లపల్లి గ్రామలో ఎంఎల్ఏ మేఘారెడ్డి ఆదేశాల మేరకు శని వారంమాజీ సర్పంచ్ సురేందర్‌గౌడ్ చేతుల మీదుగా వెంకటమ్మ సాయిలు రూ. 100016, రాజేశ్వరికి రూ.20000 ,షైన్‌కి రూ.15000/ల చెక్కులు అందించడం జరిగింది. శాసనసభ్యులు మేఘారెడ్డికి ఎలక్షన్స్ సమయంలో చెప్పిన మాట ప్రకారంగా పేదఇంటి పెద్ద కొడుకుల ఆపద సమయంలో అండగా ఉంటు న్నాడని ఇట్టి లబ్దిదారులు సంతోషాన్ని వ్యక్త పరచడం జరిగింది. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, రామన్ గౌడ్, శ్రీనివాసులు, చంటి నాయుడు, మహాదేవయ్య, ముష్టి శ్రీనివా సులు, రంగన్న యాదవ్, నీలం బీమపల్లి, శివకుమార్ గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు ఠాకూర్ బాలాజీ సింగ్‌కు పరామర్శ



ఠాకూర్ బాలాజీసింగ్‌ను పరామర్శిస్తున్న ఉప్పల వెంకటేష్, పలువురు నేతలు

**కల్వకుర్తి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణం హను మాన్‌నగర్‌లో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు ఠాకూర్ బాలాజీసింగ్ తండ్రి రతన్‌సింగ్ ఇటీవల మృతి చెందా రు. విషయం తెలుసుకున్న తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్ శనివారం బాలాజీసింగ్ నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామ ర్శించి సంతాపం వ్యక్తం చేస్తూ మనోధైర్యం కల్పించారు. ఆయనతో పాటు కల్వకుర్తి మాజీ మున్సిపల్ ఛైర్మన్‌లు ఎడ్మ సత్యం, రాచోటి శ్రీశైలం, కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మధు, జిల్లా నాయకులు గోపాల్ నాయక్, శ్రీశైలం గౌడ్, జ్యోతయ్య, దారమోని గణేష్, వహీద్, గుమ్మకొండ రాజు, పూరి రమేష్, వట్టేపు కిషోర్, శేఖర్ గౌడ్, ఖాదర్, సాదిక్, సురేష్‌గౌడ్, దేవయ్య, కృష్ణ, హనుమంతు నాయక్ తదితరులు ఉన్నారు.

# ఓటర్ జాబితా పరిశీలన



ఓటర్ జాబితా పరిశీలన సరళని పరిశీలిస్తున్న డిప్యూటీ తాసిల్దార్

**చిన్న చింతకుంట, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :** మండలంలోని తహసిల్దార్ కార్యాలయం లో ఓటర్ జాబితా పరిశీలన కార్యక్ర మాన్ని చేపట్టారు. 2002 నుంచి 2025 వరకు ఎంతమంది ఓటర్లు ఉన్నారన్నది గుర్తించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశం మేరకు ఈ కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్తలచే ఓటర్ జాబితా పరిశీలన చేపడుతున్నట్లు తహసిల్దార్ ఎల్లన్న శనివారం తెలిపారు. ఓటర్ జాబితాను నాలుగు విభాగాలుగా విభజించారు. ఏ.విభాగంలో 2002 నుంచి 2025 వరకు ఎంత మంది ఓటరు జాబితాలో ఉన్నారు ఈ విభాగానికి ఎరుపుగుర్తు వెయ్య డం. బి.విభాగంలో 1987కు ముందు జన్మించి 2025 వరకు ఓటర్కు 38సం.రాలు వయసు ఉంటుందని ఈ భాగానికి బ్లూగుర్తు, సి.విభాగంలో 1987నుంచి 2025 వరకు జన్మించిన ఓటర్ల వయసు 39 సంవత్సరాలు ఉంటుందని ఈ విభాగానికి ఆకుపచ్చ గుర్తు, డి.విభాగంలో 2004 మధ్య నుంచి 2025 వరకు ఓటర్ వయసు 18 పైగా ఉంటారని ఈ విభాగానికి నలుపు గుర్తు వేయడం జరిగిందని ఈ ఓటరు జాబితాలో కలర్ మార్క్ వేయడంవల్ల తొందరగా ఓటరు సంఖ్యను గుర్తించడానికి వేయడం జరిగిందని తహసిల్దార్ తెలిపారు. రెండు రోజులుగా ఓటర్‌జాబితా పరిశీలన కార్యక్రమాలు చేపడుతున్నామని ఆది వారంతో పూర్తిగా పరిశీలన పూర్తవుతుందని ఆయన తెలిపారు.

# యూరియా కొరతను తీర్చాలి

**అఖిలభారత ఐక్య రైతు సంఘం డిమాండ్**



తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సంఘం నేతలు

**చిన్న చింతకుంట, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :** రైతులకు సరిపడా యూరియా పంపిణీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పూర్తిగా విఫలమయ్యాయని అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రామచందర్ విమర్శించారు. శనివారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ ఎల్లన్నకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి దిగుమతి సుంకాన్ని 11 శాతానికి తిరిగి విధించాలని, పత్తికి మద్దతు ధర రూ.10 వేలు నిర్ణయించాలని, నూతన వ్యవసాయ చట్టాన్ని రద్దు చేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేసినట్లుఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొండారెడ్డి, కార్యదర్శి నరసింహులు, కమిటీ మెంబర్స్ కోల అంజన్న, గోపాల్, బీడీ కార్మిక సంఘం నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచవద్దు

**తెలంగాణ జల సాధన సమితి జిల్లా కోకన్వీనర్ హెచ్.నర్సింహా**

**నారాయణ పేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :** ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచకూడదని తెలంగాణ జల సాధన సమితి జిల్లా కోకన్వీనర్ హెచ్.నర్సింహా విజ్ఞప్తి చేశారు ఎత్తు పెరిగితే ఉమ్మడి మహబూబ్‌నగర్ నల్గొండ రంగారెడ్డి జిల్లాలు ఎడారులుగా మారే ప్రమాదం ఉందనిఆయన ఆందోళన వ్యక్తంచేశారు. మక్తల్-నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నీటికి కూడా ఆటంకం కలుగుతుందని హెచ్చరించారు ఈ విషయంలో తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు అధికారులు కర్ణాటక ప్రభుత్వంతో బలంగా నిలబడి మహారాష్ట్రతో కలిసి సుప్రీంకోర్టులో వాదనలు వినిపించాలని కోరారు. అదే విధంగా ఆల్మట్టి డ్యాం ఎత్తు పెరిగితే జూరాల ప్రాజెక్టుకు కూడా నీరు రాకపోవచ్చని ఆయన స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే జోక్యం చేసుకుని తెలంగాణ రైతులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

## పండుగలకు ఆర్టీసీ బస్సుల చార్జీలను పెంచడం సరైనది కాదు


పేట డిపో మేనేజర్ లావణ్యకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు20 ప్రభాతవార్త :** హిందూ పండుగలు, జాతరల సమయంలోనే ఆర్టీసీ బస్సు చార్జీలను పెంచి హిందూ ప్రయాణికులను ఆర్థిక ఇబ్బందులకు గురిచేయడం సరైనది కాదని నారాయణపేట జిల్లా విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో పేట డిపో మేనేజర్ లావణ్యకు శనివారం వినతిపత్రం అందించారు. అంతకుముందు డిపో ప్రధాన గేటు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. హిందువుల పండుగల సమయంలో చాలామంది ప్రయాణికులు స్వస్థలాలకు వస్తుంటారని అలాంటి సమయం చూసి బస్సు చార్జీలను పెంచడం ఎంతవరకు సమంజసమన్నారు. డీజిల్ రేటు పెరగకున్న ఉద్దేశపూర్వకంగా హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా బస్సు చార్జీలను పెంచడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి బస్సు చార్జీలను ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.గతంలో రాఖీ పండుగకుకూడా ఉద్దేశపూర్వకంగా బస్సు చార్జీలో పెంచడం జరిగిందన్నారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్, రవి కుమార్ గౌడ్, ప్రవీణ్, వడ్ల శ్రావణ్,కృష్ణ, నరసింహ,చక్రి, శివకుమార్,రవి, శ్రీను, వెంకటేష్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పథకాలను సద్వినియోగం చేసుకోండి

**జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం.ఎ రషీద్**

**నారాయణ పేట, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా లోతెలంగాణ ప్రభుత్వం మైనారిటీల అభ్యున్నతి కోసం రెండు కొత్త పథకాలను ప్రారంభించినట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఏంఎ రషీద్ తెలిపారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన వితంతువులు విడాకులు పొందినవారు అనాధలు అవివాహిత మహిళలకు చిన్న వ్యాపారాల కోసం ఒక్కొక్కరికి ..50,000 సాయం రేవంతన్నా కా సహారా ఫఖీర్ దుదేకుల వర్గాలకు మోపెడ్ వాహనం కోసం ఒక్కొక్కరికి రూ.1,00,000 గ్రాంట్‌రిజిస్ట్రేషన్లుప్రారంభం -19.09.2025 చివరి తేదీ -06102025ఆఫ్‌లైన్ దరఖాస్తులు పరిగణలోకి తీసుకోరు అర్హులైన వారు వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు మరిన్ని వివరాలకు కలెక్టరేట్ కాంప్లెక్స్‌లోని మైనారిటీ సంక్షేమ శాఖను సంప్రదించవచ్చని తెలిపారు.

## పేదల వైద్యానికి అండగా సీఎంఆర్ఎఫ్ పథకం



**వెల్దండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ఆర్థికంగా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన గంటల రమేష్ ముదిరాజ్‌కు మంజూరైన రూ.40 వేల ముఖ్యమంత్రి సహాయనిధి నుండి చెక్కును శనివారం ఎమ్మెల్యే బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల వైద్యానికి సీఎంఆర్ఎఫ్ పథకం భరోసా కల్పిస్తూ వారిని భరోసానిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్, శివ, సమీర్, రాజుతో పాటు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడిని అభినందించిన ఎంఈఓ

**ప్రధానోపాధ్యాయుడు రజినీకాంత్ ప్రోత్సాహంతో**
**ఇద్దరి విద్యార్థుల నుంచి 33 మంది విద్యార్థులు పాఠశాలకు రాక**


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ చంద్రుడు

**వెల్దండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** ప్రైవేటు పాఠశాల చదువుల కన్న ప్రభుత్వ పాఠశాలలో చదివే చదువు మిన్న అని విద్యార్థులు వారి తల్లి దండ్రులను మెప్పించరు. ఓ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు మండలంలోని గానుగట్టు తండాలోని కొర్దవాడ ప్రాథమిక పాఠశాలలో గత సంవత్సరం ఇద్దరే ఇద్దరు విద్యార్థులు పాఠశాలకు రాగా ప్రధానోపాధ్యాయుడు రజినీకాంత్ ప్రధానో పాధ్యాయుడిగా విధుల్లో చేరినప్పటి నుండి పాఠశాలను బలోపేతం చేయాలనే దిశగా గ్రామంలోని ఇల్లు ఇల్లు తిరిగి విద్యార్థులను మెప్పించివిద్యార్థుల సంఖ్యను పెంచి విద్యార్థులకు అర్థమైన రీతిలో విద్యను అందిస్తూ మిగతా ప్రభుత్వ పాఠశాలలకు ఆదర్శంగా నిలిచింది. నేడు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఇదే చొరవ తీసుకుంటే ప్రభుత్వా లక్ష్యం నెరవేరుతుంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రజనీకాంత్‌ను ఎంఈఓ చంద్రుడు అభినందించారు. మండల పరిధిలోని పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు.అందులో భాగంగా జెడ్పీహెచ్ఎస్ పాఠశాల పెద్దాపూర్, చెర్కూర్, బర్కత్‌పల్లి, కొర్దవాడ తండా పాఠశాలలనిర్వహించిన సమావేశంలో ఎంఈఓపాల్గొని విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు కాంప్లెక్స్ సిఆర్పిలు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన గిరిజన విద్యార్థి బాణావత్ లావణ్య



**వెల్దండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కళ్యాణవాగు తండాకు చెందినలంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ శంకర్ నాయక్ శారదల కూతురు లావణ్య కష్టపడి చదివి నేటి పరీక్షలో ప్రతిభను కనబరిచి ములుగు జిల్లా ఆర్‌విఎం మెడికల్ కళాశాల ఎంబిబిఎస్‌లో సీటు సాధించారు. ఎంబిబిఎస్ సీటు సాధించిన లావణ్యను రాష్ట్ర విద్యాకమిషన్‌మెంబర్ చారకొండవెంకటేష్‌తో గ్రామస్తులు మండల ప్రజలు అభినందించారు.

## రాజీవ్ స్వగృహలో మున్సిపాలిటీ స్వచ్ఛహీ సేవ


మానవ హారంగా ఏర్పడిన ఎంజెపీ గురుకుల బాలికలు

**భూత్పూర్,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపాలిటీ సానిటేషన్ విభాగం శనివారం సారిక టౌన్‌షిప్ రాజీవ్ స్వగృహలో స్వచ్ఛహీ సేవ నిర్వహించారు.స్వచ్ఛ సర్వేచ్ఛన్ ఇంచార్జీ శివప్రసాద్ ఆధ్వర్యంలో టౌన్‌షిప్‌లో ఉన్న ఎంజెపీ బాలికల గురుకుల విద్యార్థినులు చచ్ఛ భారత్ పేరిట భారీ ర్యాలీ నిర్వహించారు.విద్యార్థినులు శ్వేతవర్ణ దుస్తులు ధరించి స్వచ్ఛతను పాటించాలని కోరుతూ మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ పరిజ్ఞానాన్ని కల్గించారు.మున్సిపల్ స్వచ్ఛ సర్వేచ్ఛన్ ఇంచార్జీ శివప్రసాద్,కమిషనర్ నూరుల్ నజీబ్ విద్యార్థినులకు తడిచెత్త,పొడిచెత్తపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్,సూపరింటెండెంట్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నవరాత్రి ఉత్సవాలను జరుపుకుందాం

**చిన్నచింతకుంట,సెప్టెంబరు 20 ప్రభాతవార్త :** రాబోయే దేవి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకుందామని కాంగ్రెస్ పార్టీ నేతలు ఎస్ వెంకటేష్, మహమూద్ లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ ఈశ్వర( శివాలయం) దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయంలో ఏర్పాటు చేయబోయే దుర్గ మాత విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ పదివేలు పంపడం జరిగిందని నేతలు తెలిపారు. నగదును ఆలయ ప్రధాన అర్చకులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్, ప్రతాప్ ,నాయకులు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

**21 నుండి 22 వరకు**

## సెపక్టక్రా ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్‌షిప్ పోటీలు

**అసోసియేషన్ అధ్యక్షులు బండారు శ్రీనివాస్‌గౌడ్**


ఏర్పాట్లను పరిశీలిస్తున్న మార్కెట్ యార్డ్ చైర్మన్ బండారు శ్రీనివాస్‌గౌడ్

**వనపర్తి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** సెప్టెంబర్ 21 నుంచి 22 వరకువనపర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో సెపక్టక్రా ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్షిప్‌పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు బండారు శ్రీనివాస్ గౌడ్ ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 21న ఉదయం11 గంటలకు నిర్వహిస్తున్న 11వ సెపక్టక్రా టోర్నమెంట్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను శనివారం అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ పర్యవేక్షించారు. ఈ క్రీడా పోటీల్లో తెలంగాణ రాష్ట్రంలోని గతంలో ఉన్న పది జిల్లాల పరిధిలో మొత్తం 20 టీములు ఈ పోటీల్లో పాల్గొంటారని 10 టీములు మహిళలు 10 టీంలు పురుష క్రీడాకారులు సెపక్టక్రా టోర్నమెంటులో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ క్రీడా పోటీలకు రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, రాష్ట్రస్పోర్ట్స్ చైర్మన్‌శివసేనారెడ్డి తదితరులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ పోటీలను తిలకించేందుకు జిల్లాలోని క్రీడాకారులతో పాటు క్రీడాభిమానులు ప్రజలు భారీఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సెపక్టక్రా పోటీల్లో వనపర్తి నియోజకవర్గంలోని జిల్లా ఖిల్లా గణపురం మండలానికి చెందిన జాతీయ క్రీడాకారిణి వనిత ప్రభుత్వ ఉద్యోగం సాధించిందని ఆమె కూడా ఈ క్రీడా పోటీలో పాల్గొంటూ మరోసారి జాతీయస్థాయి నేషనల్ పోటీలకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఈ క్రీడల్లో ఎంపిక అయిన క్రీడాకారులు వచ్చే నెలలో గోవాలో జరిగే జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ క్రీడాపోటీల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు భాస్కర్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, గట్టు వెంకన్న,ఉప్పల భాస్కర్, జగదీశ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించింది


న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతిగౌడ్

**దామరగిద్ద, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి లీగల్ సర్వీసెస్ సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు శనివారం రోజు నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలంలోని కానుకుర్తి, గడి మున్కంపల్లి, ఉడుమల్గిద్ద, గ్రామాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ విజ్ఞాన సదస్సును చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి గౌడ్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ నాగేశ్వరి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందని అన్నారు. వృద్ధుల సంరక్షణ మరియు సంక్షేమానికి సంబంధించిన చట్టాలు, పథకాల గురించి అవగాహన కల్పించడం, సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, గిరిజన హక్కులు , బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, వయోవృద్ధుల చట్టం, పిల్లలు వారసులు తమ తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్లకు ఆర్థికంగా, శారీరకంగా, మానసికంగా సహాయం అందించడం వారి చట్టబద్ధమైన బాధ్యత మహిళలకు రక్షణ చట్టంఉన్నదని నిత్యావసర సరుకుల చట్టంద్వారా ప్రతి ఒక్క వ్యక్తితమ యొక్క రసీదులను జాగ్రత్తపరచుకొని నష్టంవారిని ఎదుర్కోకుండా తమను తాను కాపాడుకోవాలని తెలిపారు.న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి న్యాయ సేవా సంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి అమలు వంటివి, న్యాయ సలహాల కోసం 15100 నెంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయత్ సెక్రెటరీస్ రాజేష్,అస్మాబేగం, నిరంజన్‌కుమార్, ఏఎస్ఐ అరుణ్ పోలీస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ వాసులకు న్యాయం చేస్తాం

**జౌలిశాఖ ఏడిఓ విజయ్ కుమార్**


గాంధీనగర్ కాలనీని సందర్శించిన జౌలి శాఖ ఏడిఓ విజయ్ కుమార్

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలో గాంధీనగర్ వాసులకు న్యాయం చేస్తామని జౌలి శాఖ ఏడిఓ విజయ్ కుమార్ హామీ ఇచ్చారు. గాంధీ నగర్ లో చేనేత కార్మికులకు ఇండ్ల రిజిస్ట్రేషన్, సొసైటీలో సభ్యత్వం కల్పించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ టియుసిఐ కార్మిక సంఘం పోరాటం ఫలితంగా శనివారం గాంధీనగర్ కాలనీని జౌలి శాఖ ఏడిఓ విజయ్ కుమార్ సందర్శించారు. గాంధీనగర్ కాలనీవాసులు తాయమ్మ గుడిదగ్గర జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ టౌన్ కార్యదర్శి కెంచ నారాయణ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు బి.నరసింహ హాజరై మాట్లాడుతూ నారాయణపేట పట్టణంలో హ్యాండ్ లూమ్ వీవర్స్ సొసైటి (హెచ్ డబ్ల్యూసిఎస్ ) సొసైటీకి చెందిన 4267 మంది చేనేత కార్మికుల వారసత్వం యాడిట్ రిపోర్ట్ ప్రకారం 4267 మంది చేనేత కార్మికులు ఉన్నట్టు చూపుతూ కార్మికులకు ఇండ్ల రిజిస్ట్రేషన్, సొసైటీలో సభ్యత్వం ఇవ్వకుండా, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నారని, కలెక్టర్, జౌలిశాఖ అధికారుల దృష్టికి ఈ విషయంపై దశలవారీగా ఈ విషయంపై దశలవారీగా పోరాటం నిర్వహించడం జరిగింది. ఈ పోరాటం ఫలితంగానే జౌలి శాఖ ఏడిఓ విజయ్ కుమార్ నేరుగా గాంధీ నగర్ కు వచ్చి, కార్మికులకు ఇండ్ల రిజిస్ట్రేషన్ సొసైటీలో సభ్యత్వంకల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయంపై అధికారులు వెంబడి స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్, లైన్ పార్టీ డివిజన్ నాయకులు, వెంకట్ రాములు,మైనార్టీ కాలనీ అధ్యక్షులు సాదిక్, సలీం, నజీర్ చేనేత కార్మికులు, నాగేందర్, ఏడికే, కమలాపూర్ మహేష్, సంఘ నర్సిములు, సచిన్, అంబర్నాథ్, నందు, నాగేందర్, అనిల్, నిఖిల్, జగదీష్, మల్లేష్, నవీన్, చంద్రకాంత్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి



**అలంపూర్ సెప్టెంబర్ 20,ప్రభాతవార్త:** అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈమెలమ్మ అన్నారు. శనివారం అలంపూర్ చౌరస్తాలోని మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం గత మేనిఫెస్టో పెట్టిన విధంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని.అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షల రూపాయలు ఇచ్చి. ప్రీ ప్రైమరీ స్కూలు మరియు పిఎం శ్రీవిద్యను అంగనవాడిలానే కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.అంగన్వాడీల పైన పని భారం పెరిగిపోతుందని దీని తగ్గించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని .అలాగే అంగన్వాడీలకు కొత్త మొబైల్ ఫోన్లు అలాగే ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ వరకు ఏదో ఒకటి చేయించాలని అలాగే టీచర్ల ఆయాల పోస్టులు భర్తీ చేయాలని. మెనూ చార్జీలు పెంచి డబుల్ సిలిండర్ ఇవ్వాలని వంట పాత్రలు ఇంటి అద్దెలు చెల్లించాలని. బిఎల్ఓ డ్యూటీరదు చేసి పండగ సెలవులు ఇవ్వాలన్నారు.రికార్డులు ప్రభుత్వమే సప్లై చేసి ఐదు సంవత్సరాల లోపు పిల్లలను ప్రైవేట్ స్కూలుకు పంపకుండా అంగన్వాడి సెంటర్ లో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని. అలాగే పెన్షన్ రిటైర్మెంట్ ప్రమాద ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది జిల్లాఅధ్యక్షురాలుగా సలోమి,కార్యదర్శిగాఈమెలమ్మ,కోశాధికారిగా శాంతమ్మ, ఉపాధ్యక్షులు సహకారశులుగా అనసూయ, ఈశ్వరి, కమిటీ మెంబర్స్‌గా ఆదిలక్ష్మి,జ్యోతి, లక్ష్మి,సుమిత్ర,చిట్టెమ్మ, బియ్యం,ఎన్నుకోవడం జరిగింది.

## అర్హులైన నిరుపేదలకు పింఛన్లు మంజూరు చేయాలి


వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**ఖిల్లాఘనపురం సెప్టెంబర్20, ప్రభాతవార్త;** అధికార కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు కొత్త పెన్షన్లు మంజూరు అలాగే పెన్షన్ల పెంపును వెంటనే అమలుపరచాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రామచంద్రయ్య ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వృద్ధులతో పాటు భర్తలు మరణించిన వారు వికలాంగులు అనేకమంది కొత్త పెన్షన్ల కోసం ఎదురు చూస్తున్నారని, 2000 పెన్షన్ 4000 రూపాయలు చేస్తామని ముఖ్యమంత్రి శాసనసభ ఎన్నికలలో ప్రకటించారని వికలాంగులతో పాటు వృద్ధులకు వెంటనే పెంచిన పింఛన్లను మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెన్షన్ల పెంపు కొత్త పెన్షన్ల మంజూరు కోసం రాష్ట్రవ్యాప్తంగా మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుపరిచే వరకు వదిలిపెట్టేది లేదని ఇచ్చిన హామీలు నెరవేర్చుకునేందుకు ఎమ్మార్పీఎస్ తో పాటు ప్రజలందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రాళ్ల కృష్ణయ్య బిజెపి నాయకులు ఆశన్న విక్రమ్ పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బలరామ జయంతి ఉత్సవాలు


బలరామ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**నారాయణపేట, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా కేంద్రంలో రైతులఆరాధ్య దైవం బలరాముని జన్మదినాన్ని పురస్కరించుకొని పళ్ళబురుజు బార్పేట్ వెంకటేశ్వర దేవాలయంలో నగర అధ్యక్షుడు ఆకుల వెంకటప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా రైతులు ఐక్యంగా ఉండి సమస్యలను భారతీయ కిసాన్ సంఘం ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. సేంద్రియ ఎరువులు,వర్మి కంపోస్ట్, పశువులఎరువులు వాడి భూసారాన్నికాపాడుకోవాలని విషపూరిత ఎరువులు ఉపయోగించవద్దని రైతులకు అవగాహన కల్పించారు. ఎత్తిపోతల పథకం ద్వారా వచ్చే నీటిని సమర్థంగా వినియోగించుకోవాలి రెవెన్యూ సమస్యలు విద్యుత్ లోపాలు సాగునీటి సమస్యల పరిష్కారానికి సంఘం ముందుంటుందని తెలిపారు. రైతులు పండించిన పంటలను సరైన ధరలకు అమ్ముకోవాలని దళారీ వ్యవస్థపై కఠినంగా పోరాడాలని సూచించారు రైతులు కూరగాయలు పండ్లు,పూల సాగుకు ప్రాధాన్యతనివ్వాలని, పాల ఉత్పత్తి, పశుసంపద, కోళ్ల పెంపకం, మేకల పెంపకంపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. గోమాత రక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు శాసమూల బాలప్ప యాదవ్ ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, సహాయ కార్యదర్శి ప్రభువు మిస్కిన్, నగర ఉపాధ్యక్షులు విశ్వనాథ్ రెడ్డి, లక్ష్మీనారాయణ గొడుగు, పట్టణ కార్యదర్శి అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా సెలవుల్లో ఊరెళ్తున్నారా జాగ్రత్త

**నారాయణ పేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**



**నారాయణ పేట, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా ప్రజలకు దసరా సందర్భంగా ప్రజలు ఊర్లకు వెళ్లే ముందు అప్రమత్తంగా ఉండాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పోలీసుల సూచనలు ఇళ్లు, కాలనీలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి ఊరెళ్తున్నప్పుడు పక్కింటివారికి స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి ఇళ్లలో లైట్లు ఆన్‌లో ఉంచి తాళం కనబడకుండా కర్టెన్ వుంచాలి. విలువైన వస్తువులు నగదు బంగారు నగలు బ్యాంకు లాకర్లలో భద్రపరచాలి వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్క్‌చేసి హాండిల్ లాక్/వీల్ లాక్ వాడాలి ప్రయాణాల్లో బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి.అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఫిర్యాదుల కోసం దయల్ 100 లేదా నారాయణపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670399 లో సంప్రదించవచ్చని ఎస్పీ తెలిపారు.

## దేశ అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలకం

**సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు**

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** దేశ అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలకమని సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావుఅన్నారు. శనివారం మహబూబ్నగర్ టీచర్స్ కాలనీలోని రామాలయంలో నిర్వహించిన సీనియర్ సిటిజన్ ఫోరం కార్యవర్గ సమావేశంలో ఇంజనీరింగ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మోక్షగుండం విశ్వేశ్వరయ్యను నేటి ఇంజనీర్లు ఆదర్శంగా తీసుకొని నూతన ఆవిష్కరణలతో కూడిన,సాంకేతిక పరిష్కారాలను అందిస్తూ, కీలకమైన ఆనకట్టలు,రోడ్లు, భవనాలువంటి మౌలిక సదుపాయాల నిర్మాణంలో కీలకమైన పాత్ర పోషిస్తున్నారని ఆయన కొనియాడారు.అనంతరం పలువురు ఇంజనీర్లను ఫోరం సభ్యులు శాలువా, మెమోంటోతో ఘనంగాసన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రాజసింహుడు, ప్రధాన కార్యదర్శి నస్కంటి నాగభూషణం, కోటిరెడ్డి,గంగాధర్, అశోక్, కృష్ణుడు, జి.నాగభూషణం, లక్ష్మణ్ గౌడ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి రథయాత్ర


భవానిమాత బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చర్చించుకుంటున్న దృశ్యం

**నారాయణపేటటౌన్, సెప్టెంబరు20 ప్రభాతవార్త:** దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి , భవాని మాత బ్రహ్మోత్సవాలు యానగుంది సూర్య నంది క్షేత్రంపై సోమవారం నుండిఘనంగా ప్రారంభమవుతున్నట్లు నిర్వాహకులు ఏవి మందార బండి శివరాం రెడ్డి శనివారం తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమావాస్య రోజు శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వెండి రథం శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ మాత చిత్రపట రథాన్నివిజయ సాయి కాలనీలోని ఏవి మందార నివాసం నుండి రథయాత్ర ప్రారంభమవు తుందన్నారు అదేవిధంగా పాత బస్టాండ్ సుభాష్ రోడ్ మధ్యలబీడ్,దామరగిద్ద,గడి ముస్కన్‌పల్లి, కాన్ కుర్తిమీదుగా సూర్య నంది క్షేత్రానికి చేరుకుంటుందన్నారు కావున భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## శిథిలావస్థలో ఉన్న వసతిగృహాన్ని నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి



**వెల్దండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని బీసీ వసతి గృహం పూర్తిగా శిథిలావస్థకు చేరి విద్యార్థులు రోజురోజుకు బిక్కు బిక్కుమంటు కాలం గడుపుతున్నారని, నూతన వసతి గృహాన్ని నిర్మించాలని కోరుతూ శనివారం కల్వకుర్తిలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఏబీవీపీ మండల కన్వీనర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ వసతి గృహం పైకప్పు పెచ్చులుఊడుతూ కూలడానికి సిద్ధంగాఉందని, నూతన భవనాన్ని నిర్మించాలనిఎమ్మెల్యేను కోరగా సానుకూలంగా స్పందించారన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు తదితరులు ఉన్నారు.

## కళాకారులకు డప్పుల అందజేత


కళాకారులకు డప్పులు అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో నాయకులు కాయితి యాదవ రెడ్డి కళాకారులకు 15 డప్పులను అందజేశారు. అదే విధంగా ఆసుపత్రిలో చికిత్స పొంది మృతి చెందిన పోలే చంద్రయ్య కుటుంబానికి ముఖ్య మంత్రి సహాయనిధి ద్వార రూ.60 వేల చెక్కును అతని భార్య గోపమ్మకు శనివారం కాయితి యాదవ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా యాదవ రెడ్డి మాట్లాడుతూ పెద్దాపూర్ గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా పనిచేస్తానని, పుట్టిన గ్రామానికి సేవ చేయడం అదృష్టంగా భావిస్తానన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తనతో కలిసి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సుధాకర్‌రెడ్డి, పోలే రాజు, రమేష్‌నాయక్, కొప్పు కృష్ణయ్య, పోలే హరికృష్ణ, కటికే సహదేవ్, పాపయ్య, పోలే వినోద్, పోలే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెడిసిన్‌లో మెరిసిన ఆర్యవైశ్య ఆణిముత్యం



**కల్వకుర్తి, సెప్టెంబర్20 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణానికి చెందిన పోల లక్ష్మి మేఘన ఆర్యవైశ్య ఆణిముత్యం ఇటీవల విడుదలైన నీట్ పరీక్షలో 123వ క్యాటగిరితో 1207 ర్యాంకు సాధించి పరీక్షలో సత్తా చాటింది. శుక్రవారం నిర్వహించిన మెడికల్ కౌన్సిలింగ్‌లో వనపర్తి ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించి ఉత్తమ ప్రతిభ చాటుకుంది. కల్వకుర్తి పట్టణానికి చెందిన పోలా శ్రీధర్ లావణ్య దంపతుల కుమార్తె లక్ష్మిమేఘన తమ కుమార్తె ఎంబిబిఎస్ సీటు సాధించడంతో తల్లిదండ్రులు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. లక్ష్మిమేఘనను కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులతో పాటు పలువురు అభినందించారు.

# బతుకమ్మ పండుగ సంప్రదాయాలకు ప్రతీక

## పలు పాఠశాలల్లో బతుకమ్మ సంబురాలు

**భూత్పూర్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** సోమవారం నుంచి వరుసగా దసరా సెలవులు ఉన్నందున పలు పాఠశాలల్లో బతుకమ్మ సంబురాలు రెండ్రోజుల ముందుగానే ఆయా పాఠశాలల బాలబాలికలు శనివారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని సాహితీ ఉన్నత పాఠశాల, న్యూ ఎరా హైస్కూల్, ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాల, తాటికొండ జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి బతుకమ్మ ఆట పాటలతో ఘనంగా సంబురాలు నిర్వహించారు. సాహితీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు పట్టణ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై వివిధ వేషధారణలతో అలరించిన చిన్నారి బాలబాలికలను అభినందించారు. సాహితీ హైస్కూల్ కరస్పాండెంట్ సత్యనారాయణ(సత్యం), న్యూఎరాహైస్కూల్ కరస్పాండెంట్ వెంకటక్రాంతి కుమార్, భూత్పూర్ జెడ్పీ ఉన్నత పాఠశాల జీహెచ్ఎం ఆనందమ్మ, తాటికొండ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు బాలు యాదవ్ బతుకమ్మ వేడుకల్లో పాల్గొని చిన్నారి బాలలను అభినందించి తగిన బహుమతులను అందజేశారు. ఇదే విధంగా మోనప్పగుట్టలో ఉన్న జ్ఞానభారతి హైస్కూల్‌లో బాలబాలికలు బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ కిరణ్మయి, చైర్మన్ లక్ష్మణ్ ఇతర ఉపాధ్యాయులు వివిధ వేషధారణలతో బతుకమ్మలను ఎత్తుకున్న బాలలను ఈ సందర్భంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

**సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ : ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి**

**నారాయణపేట, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :** శనివారం రోజు స్థానిక శ్రీ చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఉమెన్ ఎంపవర్మెంట్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగాజరిగాయి. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని ఎమ్మెల్యే డా. పర్ణిక రెడ్డి అన్నారు. ప్రిన్సిపల్ డా. మేర్సీ వసంత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ పేరు చెప్పగానే గుర్తొచ్చేది బతుకమ్మ పండుగ ఇది పూలతో జరుపుకునే దేశంలో అరుదైన పండుగ ప్రకృతితోమన అనుబంధాన్ని బతుకమ్మ మరింత బలపరుస్తుంది అని అన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, ఆర్టీవోమెంబర్ రాజు అధ్యాపకులు రంగారెడ్డి, ఏ. భాస్కర్‌రెడ్డి, డా. సి. హెచ్. శంకర్, జి. శ్రీనివాస్ నిర్మల, బి. కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఇటిక్యాల సెప్టెంబర్ 20, ప్రభాతవార్త;** ఎర్రవల్లి మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాల నందు శనివారంముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఇట్టి బతుకమ్మ వేడుకలలో మొదటగా పాఠశాల కరస్పాండెంట్ మధులిక, గోవర్ధన్ రెడ్డి, బతుకమ్మకు పూజా కార్యక్రమంలో పాల్గొని మీకు మీ కుటుంబ సభ్యులందరికీ ముందస్తు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియపరిచారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, కరస్పాండెంట్ మధులికరెడ్డి, ప్రిన్సిపాల్‌నందిని కేని, వైస్ ప్రిన్సిపల్ మహిమ, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రియాంక, మహిళ అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

**కృష్ణ, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** కృష్ణ మండల కేంద్రంలోని జ్ఞాన సంగమ పాఠశాల గుడేబల్లూరులోని మేరీ మెమోరియల్ పాఠశాలలో శనివారం తెలంగాణ రాష్ట్ర పండుగ అయినటువంటి బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం శ్రీజ్ఞాన సంగమపాఠశాలలో బతుకమ్మపండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా జ్ఞానసంగమ పాఠశాల కరస్పాండెంట్ శివరాజ్ పటేల్, ప్రిన్సిపాల్ శీలా మంజు నాథ్, వెంకట్‌రెడ్డి, తాయప్ప, భీమ్, ప్రభు, విష్ణు, జయశ్రీ, అంబికా, భాగ్య, పార్వతి, అప్సాన, ఈశ్వరి, పూజ, శ్రీదేవి, సుకన్య, ఉపాధ్యాయుల బృందం మేరీ మెమోరియల్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వేడుకల్లో పాల్గొన్నారు.

**చిన్నచింతకుంట, సెప్టెంబరు20 ప్రభాతవార్త :** మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలతో పాటు మండల కేంద్రంలో గల సాందీప పాఠశాలలో శనివారం బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. విద్యార్థులు తీరొక్కపూలతో బతుకమ్మను పేర్చి, భక్తిశ్రద్ధలతో పూజ చేసి, బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతు నృత్యాలు చేశారు. విద్యార్థులు చక్కటి కోలాటం వేస్తూ చూపర్లను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కాంతయ్య, ప్రిన్సిపాల్ కృష్ణయ్యలు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు మన సంస్కృతి సాంప్రదాయాలు కూడా తెలియజేయాలనే ఉద్దేశంతో పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందంసుధాకర్, నవీన్, రేవతి, కవిత, రాగిణి, శ్రీలత, ఫాతిమా, మేఘన, మహేజాబీన్ బేగం, సునీత, మసుధ, రేఖ, విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి












**నవాబుపేట, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :** తెలంగాణ సాంప్రదాయ సాంస్కృతికకు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగ ముందస్తుగా మండలంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. మండల కేంద్రంలోని న్యూ చాణక్య స్కూల్, తీగలపల్లి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థి విద్యార్థులు శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రైవేటు ప్రభుత్వపాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు మన తెలంగాణ రాష్ట్రం నిలయమైందన్నారు. కార్యక్రమంలోచాణక్య స్కూల్ మేనేజ్మెంట్ కరస్పాండెంట్‌సునీల్, సందీప్ కుమార్, తీగలపల్లి ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**లింగాల, సెప్టెంబరు20 ప్రభాతవార్త:** దసరా సెలవులు సందర్భంగా పాఠశాలలో చివరి పని దినం కావడంతో శనివారం లింగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు వివిధ రకాల పూవ్వులతో బతుకమ్మలుతయారు చేసిబతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా తిరొక్క పూలతో తయారు చేసిన బతుకమ్మలను పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆడి పాడారు. అనంతరం గ్రామ సమీపంలోని చెరువులో బతుకమ్మలనునిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బషీర్ అహ్మద్, ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు కొండయ్య, ఎస్టీ హాస్టల్ వార్డెన్ సనాతన బాలస్వామి, ఉపాధ్యాయులు పురుషోత్తం, పాఠశాల చైర్మన్ మంగమ్మ, వెంకటేశ్వర శర్మ, శంకరయ్య, పురుషోత్తం, శ్రీనివాస్ రెడ్డి, పిడి వసంత్ కుమార్ యాదవ్, రమేష్, నరసింహ, శేఖర్, రామచంద్రయ్య, ధరమ్ సింగ్, శివకుమార్, రాజు, సురేష్, శ్రావణ్ కుమార్, చిన్నయ్య, శశికళ, చంద్రకళ, మహేశ్వరి, యాదమ్మ, కవితా రాణి, సుజాత, ఫర్హాన బేగం పాల్గొన్నారు.

**దామరగిద్ద, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల పరిధిలోని మొగల్మడక గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ మహిపాల్, ఎస్బిఐ మొగల్మడక బ్రాంచ్ మేనేజర్ అరుణ్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం నవశ్రీ, భాగ్యమ్మ, బనదయ్య, శశిధర్, అంజీలయ్య, ప్రకాష్, మోహన్‌రెడ్డి, వెంకట్‌నాయక్, అంజిలప్ప, మల్లిఖార్జున్, వేణుగోపాల్, బీరప్ప, అబ్దుల్ హై, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**ఊట్కూర్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సిపిఎస్ పాఠశాలలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు గురునాథ్ సార్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని సాంప్రదాయబద్ధంగా వేడుకలను జరిపారు. విద్యార్థులు వివిధ రకాల పువ్వులను సేకరించి బతుకమ్మను ఎంతో అందంగా అలంకరించారు. ఆటపాటలతో సందడి చేస్తూ పాఠశాల ప్రాంగణం ఉత్సాహభరితంగా మారింది. పూలసువాసన, విద్యార్థులహర్షధ్వానాలతో పాఠశాల మొత్తం నిండిపోయింది. ఈ సందర్భంగా హెచ్. ఎం. గురునాథ్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజలఆత్మీయతకుప్రతీక. ఇదిఆడపడుచుల ఆరాధ్యదైవం. ఆదివారం నుండి రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు ప్రారంభంకానున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, గోపాల్, శిరీష, వసుంధర, అనిల్ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులు బతుకమ్మపాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సంప్రదాయబద్ధంగా వేడుకను విజయవంతం చేశారు.



## శరన్నవరాత్రి ఉత్సవాలకు మంత్రి దామోదర్ రాజనర్సింహకు ఆహ్వానం

**అలంపూర్ సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** అష్టదశ శక్తిపీఠాలలో శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరుకావాలని ఆలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, ఆలయ ఈవో దీప్తి, ఆలయ చైర్మన్ కొంకాల నాగేశ్వర్ రెడ్డి, కమిటీ సభ్యులు ఐదవ శక్తిపీఠమైన శాలువాతో సత్కరించి అమ్మవారి పట్టు వస్త్రాలు లడ్డు ప్రసాదం అందజేశారూ. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజా నర్సింహకి ఈ నెలలో శ్రీశ్రీ బాలబ్రహ్మేశ్వర, జోగులాంబ, అమ్మవారి దేవస్థానం జరగబోయే శరన్నవరాత్రి ఉత్సవాలకు రావాల్సిందిగా అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్. ఏ. సంపత్ కుమార్, దేవాలయం కమిటీ చైర్మెన్ నాగేశ్వర్ రెడ్డి, దేవాలయ ఈ. ఓ. దీప్తి, దేవాలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి గౌరవ ఆహ్వానం పలికారు .

## జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



జోగులాంబ ఆలయ సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి ఎన్‌వి శ్రావణ్ కుమార్

**ఇటిక్యాల సెప్టెంబర్ 20, ప్రభాతవార్త;** జోగులాంబ అమ్మవారి ఆలయాన్ని శనివారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ఎన్. వి శ్రావణ్‌కుమార్‌దర్శించుకుని ఆలయంలో పూజలు చేశారు. వీరికి ఆలయ ఉద్యోగులు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించి స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి ప్రేమలత. అల్లంపూర్ జూనియర్ సివిల్ జడ్జి మిథున్ తేజ పాల్గొన్నారు.. ఇదే సందర్భంగా మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల పదవ బెటాలియన్ గెస్ట్ హౌస్ లో హైకోర్టు న్యాయమూర్తి ఎన్. వి శ్రావణ్ కుమార్ ను జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి సాదరంగా స్వాగతం పలికారు.

## తుంగభద్రానది జలాలతో దేవత మూర్తులకు విశేష పూజలు

**అయిజ సెప్టెంబర్ 20, ప్రభాతవార్త;** మండల పరిధిలోని వేణి సోంపురం గ్రామంలో శనివారం అయిజ పట్టణానికి చెందిన చక్రవర్తి ఆచారి ఆధ్వర్యంలో తుంగభద్రా నది జలాలతో గ్రామంలోని దేవాలయంలో దేవతామూర్తులకు అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నది తీర ప్రాంతమైన ఆధ్యాత్మిక విశేషమైన పేరు పొందిన వేణు సోంపురం గ్రామంలోఆధ్యాత్మికత నిత్య పారాయణ, దైవ చింతన కలిగిన నిరంతర భక్తి సాధనతో ప్రజలను భక్తిమార్గంలో భగవన్నామస్మరణలో, ప్రతి ఒక్కరు పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు శివన్న, నర్సోజి, వార్డు మెంబర్లు భక్తాదులు గ్రామ పెద్దలు, చిన్నారులు పాల్గొన్నారు.

## పెన్షన్ పెంపు హామీ అమలు చేయాలి

**తహసీల్దార్‌కు వినతి పత్రం అందించిన వికలాంగులు**

**ధన్వాడ, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన పెన్షన్ పెంపు హామీని వెంటనే నిలబెట్టుకోవాలంటూ వికలాంగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన తహసిల్దార్ కార్యాలయంలో శనివారం వికలాంగులు నిరసన తెలిపారు. అనంతరం తహసిల్దార్ సింధుజకు వినతి పత్రం అందించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చి రెండేళ్లు గడుస్తున్న ఇప్పటికీ నెరవేరాలేదన్నారు కాంగ్రెస్ ప్రభుత్వము హామీ ఇచ్చి మోసం చేసిందని వికలాంగులు విమర్శించారు. ఈ కార్యక్రమంలో వికలాంగులసంఘం అధ్యక్షులు రంగయ్య, వెంకటేష్. పెంటయ్య, శ్రీహరి, బాలచందర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు20 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ జన్మదిన వేడుకలను శనివారంనారాయణపేట జిల్లాకేంద్రంలో ఆయన గెస్ట్ హౌస్‌లో ఆ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా, ఆయా మండల నాయకులతో పాటు తదితరులు ఉన్నారు.

## పీయూలో శ్రమదానం

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయంలో వలంటీర్సు శ్రమదానం చేశారు. పాల మూరు విశ్వవిద్యాలయంలోరహదారికి ఇరువైపులా ఉన్నటు వంటి పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కే ప్రవీణ, చీఫ్‌వార్డెన్ డాక్టర్ ఎం కృష్ణయ్య, వైస్ ప్రిన్సిపాల్ యూనివర్సిటీపీజీ కాలేజ్‌పాలమూరు యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ 4ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎం. గాలెన్న ఎన్ఎస్ఎస్ యూనిట్ 9 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్, డాక్టర్ రవీందర్ గౌడ్, డిపార్ట్మెంట్ ఆఫ్ తెలుగు, ఎన్ఎస్ఎస్ 4 తెలుగు ఎంఎస్ డబ్ల్యూ వలంటీర్లు 50 మంది పాల్గొన్నారు .

## మహిళా సమాఖ్య ఏపీఎంకు ఘనంగా వీడ్కోలు

**ఊట్కూర్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :** ఊట్కూర్ మండల మహిళా సమాఖ్యలో సుదీర్ఘకాలంగా సేవలందించిన ఐకేపీ ఏపీఎం నిర్మల మహమ్మదాబాద్ మండలానికి బదిలీ కావడంతో, ఆమెతో పాటు మరో నలుగురు సీసీలకు మహిళా సమాఖ్య సభ్యులు ఘనంగా సన్మానం చేసి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ, మండల మహిళా సమాఖ్య అభివృద్ధికి నిర్మల కీలక పాత్ర పోషించారని, సమైక్య కార్యకలాపాలను బలోపేతం చేసి జిల్లాలో గుర్తింపు తెచ్చిపెట్టారని ప్రశంసించారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శివలీల, కార్యదర్శి అనిత తదితరులు పాల్గొన్నారు.



ఏపీఎం నిర్మలకు వీడ్కోలు పలుకుతున్న దృశ్యం

## మహీంద్రా ప్రైడ్ స్కిల్స్‌లో ఉత్తమ విద్యార్థినిగా శిరీష

**ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రశంసా పత్రం**



**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన బతుకమ్మ సంబరాల్లో భాగంగా మహీంద్రా ప్రైడ్ స్కిల్స్ ప్రోగ్రామ్ లో స్కిల్స్ టాలెంట్ టెస్ట్ దాదాపు 70 మంది విద్యార్థులకు వారం రోజుల పాటు నిర్వహించారు. శనివారం ముగింపు కార్యక్రమంలో భాగంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థినిలకు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఉత్తమ విద్యార్థినిగా పి. శిరీష ప్రథమ స్థానంలో నిలిచి ఎమ్మెల్యేల చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకుంది. ఉత్తమ విద్యార్థిగా ఎన్నికవ్వడం హర్షనీయమని బతుకమ్మ వేడుకల సందర్భంగా కాలేజీ యాజమాన్యం సమక్షంలో పి. శిరీషను అభినందించారు. ఎమ్మెల్యేలు మాట్లాడుతూ కుటుంబసభ్యులతో కలిసి సంతోషంగా బతుకమ్మపండుగజరుపుకోవాలని, వచ్చే సంవత్సరం కూడాబతుకమ్మ వేడుకలకువస్తానని చెప్పారు.

## దసరా సెలవుల్లో ఊరెళ్తున్నారా..

**◆అయితే జాగ్రత్త ◆ మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి**




**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు20, ప్రభాతవార్త:** దసరా పండుగ సందర్భంగా సెలవులు రావడంతో జిల్లా ప్రజలు గ్రామాలకు, ఇతర ప్రాంతాలకు ప్రయాణాలు చేస్తుంటారు.. అయితే ఇండ్లకు తాళాలు వేసి వెళ్లాల్సి వస్తే మాత్రం తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇలాంటి వేళల్లో చోరీలు, దొంగతనాలు జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డి. జానకి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజల భద్రత కొరకు పోలీసులు అదనపు గస్తీ ఏర్పాటు చేసి, క్రైమ్ విభాగం ద్వారానిరంతర నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, చెరువులు, బావులు దగ్గర చిన్నారులు ఆడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.

**పోలీస్ శాఖ సూచనలు..**

- ఇళ్ల పరిసరాలు, కాలనీలు, షాపింగ్ మాళ్లలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు అమర్చుకోవాలి.
- ఊరికి వెళ్లే వారు తమ పొరుగు వారికి మరియు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి.
- ఇళ్ళు లాక్ వేసేటపుడు బీరువా తాళాలు ఇంట్లో వదిలి పెట్టరాదు. తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి.
- ఇంట్లో ఒక గదిలో లైటు వేసి ఉంచితే ఇల్లు ఖాళీగా లేదని భావిస్తారు.
- ఎక్కువ రోజులు విహారయాత్రలో ఉండే వారు పేపర్, పాల డెలివరీ ఆపనివ్వాలి.
- వాహనాలకు హాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలి.
- వీధి లేదా బాహ్య ప్రాంగణంలో కాకుండా ఇంటి పరధిలోనే వాహనాలు నిలిపివేయాలి.
- విలువైన బంగారాన్ని, నగదును బ్యాంకు లాకర్లలో భద్రపరచాలి. లేకపోతే వెంట తీసుకెళ్లడం మంచిది.
- ప్రయాణంలో బ్యాగులుఎప్పుడూ దగ్గరలోనే ఉంచుకోవాలి..బస్సుల్లో పెట్టి నిర్లక్ష్యం చేయరాదు.
- అనుమానాస్పద వ్యక్తుల కదలికలు గమనించిన వెంటనే 100 లేదా మహబూబ్‌నగర్ పోలీస్ కంట్రోల్ రూం నంబర్ 8712659360 కు సమాచారం ఇవ్వాలి.
- సమాజ హితానికి కమిటీలుదొంగతనాల నివారణకు కాలనీలు, గ్రామాల్లో స్వచ్ఛంద కమిటీలు ఏర్పాటు చేసుకుని ఎప్పటికప్పుడు పోలీసులకు సహకారం అందించాలి.
- ప్రజల అప్రమత్తతతోనే సమాజంలో సుఖశాంతులు, భద్రతలు కొనసాగుతాయని ఎస్పీ సూచనలు జారీ చేశారు.

## బిజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్

**లింగాల, సెప్టెంబరు20 ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురుష్కరించుకొని లింగాల మండలంలోని సూరపూర్ గ్రామంలో బిజెపి మండలధ్యక్షులు గువ్వని నవీన్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు స్వేచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండలధ్యక్షులు గువ్వని నవీన్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని భార తీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 తేది వరకు సేవా పక్షం కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధిచెందుతుందన్నారు. సూరపూర్ గ్రామంలోని పాఠశాలలోని చెత్తను తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. అనంతరం సూరపూర్, లింగాల పారిశుద్ధ్య కార్మికులను శాలువాతో ఘనంగా సత్కరిం చారు. సేవాపక్షం మండల కన్వీనర్ అతినా రపు సాయి సాగర్, కో కన్వీనర్ చెవ్వ సైదులు, ప్లీట్ల హేమంత్, శ్రీనివాసులు, కిషోర్, మహేష్, సురేష్, శంకర్ పాల్గొన్నారు.

## పింఛన్లు పెంచే వరకు ఉద్యమం ఆగదు

**వనపర్తి, సెప్టెంబరు20 ప్రభాతవార్త:** వికలాంగుల పెన్షన్ 6వేలకి, చేయూత పెన్షన్ దారుల పెన్షన్ 4 వేలకు, కండరాల బలహీనతతో ఉన్న వారికి 15వేలు పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఉద్యమ కార్యాచరణలో భాగంగా వనపర్తి జిల్లా వ్యాప్తంగా రెవిన్యూ డివిజనల్ అధికారి సుబ్రహ్మణ్యం కు మున్సిపల్ కమిషనర్ వనపర్తి పట్టణ కేంద్రంలో, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయల ముందు ధర్నా నిర్వహించి పంచాయతీ కార్యదర్శిలకు వినతి పత్రం అందించాలనే కార్యాచరణలో బాగంగా శనివారం వనపర్తి మండలం చిట్యాల, కడుకుంట్ల , పెద్దగూడెం గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలకు పెన్షన్ దారుల చేతులమీదుగా వినతిపత్రం అందించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి వికలాంగులకు చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన హామీనీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ల పెంపులో ఇంకానిర్లక్ష్యం వహించరాదని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతిఒక్కరికి కొత్త పెన్షన్లుమంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు. మచ్చ తిరుపతి మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి గంధం లక్ష్మయ్యమాదిగ, కుశకుమార్, పి. శ్రీనివాసులు, నరసింహ మాదిగ, రామచందర్, చంద్రయ్య, మంద రాములు, భరత్ కుమార్, శాంతి కుమార్ పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న వికలాంగుల నాయకులు

## ఉగ్రరూపం దాల్చుతున్న కృష్ణమ్మ

- శ్రీశైలం డ్యాం 8 గేట్లు ఎత్తివేత
- 884.30 అడుగులకు చేరుకున్న నీటిమట్టం
- జూరాలకు పోటెత్తుతున్న వరద
- 29గేట్లు ద్వారా నీటివిడుదల



శ్రీశైలం ప్రాజెక్టు నుంచి విడుదలవుతున్న నీరు

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** శ్రీశైలం డ్యాం జలకళను సతంరించుకున్నది. వారం రోజులుగా మళ్లీ క్రమంగా పెరుగుతూ వస్తున్నది. శనివారం సాయంత్రం 6గంటల సమాచారం మేరకు డ్యాం నీటిమట్టం 885అడుగులకు గాను 884.30అడుగులకు చేరింది. డ్యాం సామర్థ్యం 215.8070టీఎంసీలకు 211.4759 టీఎంసీలకు చేరింది. జలాశయానికి జూరాల వపర్‌హౌజ్ ద్వారా 28734క్యూసెక్కులు, స్పిల్‌వే ద్వారా 214582, సుంకేసుల నుంచి 8958 క్యూసెక్కులు, హంద్రీ నుంచి 250క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. శ్రీశైలం జలాశయంలోని ఎడమ, కుడి విద్యుదుత్పత్తి కేంద్రాలకు 65,890క్యూసెక్కులు విడుదల చేశారు. డ్యాం 8గేట్లు 10అడుగులు ఎత్తి 2,22,032క్యూసెక్కుల వరద దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయం నుంచి మొత్తంగా 2,85,355క్యూసెక్కుల వరద దిగువకు అవుతున్నది. జూరాలకు ఎగువన కర్ణాటకలో కురుస్తున్న వర్షాలకు ఆల్మట్టి, నారాయణపూర్ డ్యాంలకు జలకళను సంతరించుకున్నది. పాలమూరు వరప్రదాయిని జూరాలకు స్వల్పంగా వరద పెరిగింది. ప్రాజెక్టుకు 2,39,000ఇన్‌ఫ్లో నమోదు కాగా, 29గేట్లు ఎత్తి దిగువకు 2,01,405క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. పవర్‌హౌజ్‌కు 29327క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. జూరాల పూర్తి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 4.786టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. జూరాల ఎడమ కాలువకు 1030, కుడి కాలువకు 580క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. మొత్తంగా అవుట్‌ఫ్లో 2,33,810క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదైంది.

## పెండింగ్ కేసుల పరిష్కారం వేగవంతం చేయాలి

**మహబూబ్‌నగర్ జిల్లా అదనపు ఎస్‌పి ఎన్‌బి రత్నం**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** పెండింగ్ కేసుల పరిష్కారంలో నిరక్ష్యం వీడాలని, వేగవంతంగా కేసుల విచారణ చేపట్టా లని మహబూబ్‌నగర్ జిల్లా అదన్నపు ఎస్‌పి ఎన్‌బి రత్నం ఆదేశించారు. జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు శనివారం మహబూబ్ నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అదనపు ఎస్పీ రత్నం కోర్ట్ డ్యూటీ అధికారులు కోర్ట్ లైజన్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ కోర్టు సంబంధిత కేసులు సమయానికి, న్యాయపరమైన విధానాల ప్రకారంసమర్పించడం ప్రతి అధికారుల ప్రాధాన్య కర్తవ్యమని, సాక్షులను సమయానికి కోర్టుకు హాజరు పరచడంలో ఎలాంటి నిరక్ష్యం జరగకుండా చూడాలని, పెండింగ్ కేసులను వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కోర్టు ఆదేశాలను సమయానికి అమలు చేయడమే కాకుండా, కోర్ట్ డ్యూటీ మరియు లైజన్ అధికారులు సమన్వయంతో పని చేసి న్యాయం త్వరితగతిన జరిగేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, డిసిఆర్బి డీఎస్పీ రమణారెడ్డి, డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ మగ్దూమ్ అలీ, కోర్ట్ లైజన్ అధికారులు, కోర్ట్ డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

## సీజ్ చేసిన ఇసుక డంపులను ఎత్తుకెళ్లిన వ్యక్తులపై కేసు నమోదు

**చిన్న చింతకుంట, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :** సీజ్ చేసిన ఇసుక డంపును ఎత్తుకెళ్లిన వ్యక్తులపై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసారు. చిన్న చింతకుంట ఎస్ఐ కృష్ణ ఓబుల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కౌకుంట్ల మండలంలోని తిరుమలాపూర్ గ్రామ శివారులో సర్వేనెంబర్ 101లో ఈ నెల 17న కౌకుంట్ల మండల తహసిల్దార్, ఆర్ఐలు కలిసి ఇసుక డంపును సీజ్ చేయడం జరిగింది. సీజ్ చేసిన ఇసుకను ముచ్చింతల గ్రామ రెవెన్యూసహాయకుల ఆధీనంలో ఉంచగా, ఇసుక డంపుకు కాపలాగా ఉన్నా కానీ 18న తెల్లవారు జామున సుమారు 3 గం.ల సమయంలో టిప్పర్, జెసిబి సహాయంతో ఇసుకను నింపుచుండగా ఇది గమనించిన వీఆర్ఏలు వెళ్ళి ఆపేందుకు ప్రయత్నించగా, ఇసుక నింపుకొని వారు పరారయ్యారు. కౌకుంట్ల ఆర్ఐ ఖదీర్ పాషా తిరుమలాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తులుగా నివేదికను పోలీసులకు వివరించి పిర్యాదు చేశారు. దీంతో పంతుల సత్యన్న, గోవర్ధన్, మండ్ల అంజి దేవరకద్ర అంజన్న అనే వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.